నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

గురువారం
02.09.2025

శ్రీ వీరభద్ర స్వామికి వాస్తు పూజ హోమం బలిహరణ

భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి జనవరి 12):

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పుణ్య క్షేత్రం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో సోమవారం మూడవ రోజున బ్రహ్మోత్సవాల భాగంగా కొత్తకొండ వీరన్నకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం యాగ శాలలో నైరుతి వేదిక లో వాస్తు పూజ హోమం వాస్తుబలితో స్వామివారికి బలిహార నైవేద్యం సమర్పించి మరియు సాయంకాలం స్వామివారికి నిత్య పూజ కార్యక్రమం భాగంగా మంటపు పూజ మహా లింగర్చన జ్యోతి లింగార్చన దిల్వర్చన పూర్వక హారతితో పాటు మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ తో అర్చకులు ఘనంగా పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పి కిషన్ రావు దేవస్థాన చైర్మన్ బొజ్జపురి అశోక్ ముఖర్జీ ఆలయప్రధాన ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు రాజయ్య అర్చకులు భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి మండల పశువైద్య అధికారి డాక్టర్ రహీం

నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 12 :

రైతులు పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ పశువులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు గర్భస్థ చికిత్సలు చేసుకోవాలని నాగలిగిద్ద మండల పశువైద్య అధికారి డాక్టర్ రహీం అన్నారు సోమవారం నాడు మండలంలోని ఎస్కి గ్రామంలోజిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరంలో ఆయన పాల్గొని పశువులకు గర్భస్థ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం మరియు తాండ లో పశువులను దూడలను పరిశీలించి తగిన మందులను అందజేశారు మరియు రైతులకు పశువుల పెంపకం మేలు జాతి పశుసంపద గురించి అవగాహన కల్పించారు మరియు దూడలకు నటన నివారణ మందులను వేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ గోపాలమిత్ర సూపర్వైజర్ తుక్కారెడ్డి గోపాలమిత్రులు బి శివరాజ్ జి నాగ్ గొండ పి సంతోష్ కుమార్ ఓఎస్ గోకుల్ సంగమేశ్వర్ పశు రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అంబేద్కర్ పూలే సేవ సమితిరాష్ట్ర అధ్యక్షులుగా అబ్దుల్ రహీం ఎన్నిక

నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 12 :

అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులుగా అబ్దుల్ రహీం ఎన్నికఆదివారం తేది 11 జనవరి 2026 నాడు సాయంత్రం జరిగిన ముఖ్య సమావేశంలో అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు గా అబ్దుల్ రహీం ను ఓట్ల రూపంలో 80 శాతం రాష్ట్ర కమిటీ సభ్యులు తమ తమ అభిప్రాయాలు, నిర్ణయాల ద్వారా రాష్ట్ర అధ్యక్షుడిగా అబ్దుల్ రహీం కు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, సహాయ కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఖేడ్ లో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

నిలగిరి వార్త జనవరి 12:

ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్17, నారాయణఖేడ్ ఆధ్వర్యంలోఈ రోజు జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకునిస్వామి వివేకానంద స్వామివారి విగ్రహానికి పూలమాలలు అర్పించిజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ రీజియన్17కు చెందిన సభ్యులందరూఉత్సాహంగా, చురుకుగా పాల్గొన్నారు.భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహానుభావుడుస్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంయువతకు ప్రేరణనిచ్చే అంశమని నిర్వాహకులు పేర్కొన్నారు.ప్రస్తుత సమాజ పరిస్థితుల్లో నైపుణ్యాత్మక ఆలోచనలు అత్యవసరమైన నేపథ్యంలో,స్వామి వివేకానంద బోధనలు ప్రతి ఒక్కరి జీవితానికిప్రేరణగా, మార్గదర్శకంగా నిలుస్తాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. కార్యక్రమంలో రీజినల్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్,నారీ సెల్ డైరెక్టర్ శ్వేత, సర్వస్ డైరెక్టర్ జ్యోతిర్లింగం,బిజినెస్ డైరెక్టర్ సుశాంత్, ఇంపాక్ట్ ట్రైనర్ సాయి బాబా, సారిక పాల్గొన్నారు.

తెలంగాణలో జిల్లాల విభజన..

ప్రభుత్వ తదుపరి అడుగు ఇదేనా?

- గత ప్రభుత్వం 10 జిల్లాలను 33 జిల్లాలకు పెంచిన నేపథ్యం
- ప్రస్తుత జిల్లాలను శాస్త్రీయ పద్ధతిలో సరిచేసేందుకు ఒక ప్రత్యేక కమిటీ
- జనగణన అయ్యేవరకు సరిహద్దులు మార్చొద్దని కేంద్రం సూచన

పత్యేకప్రతినిధి నీలగిరివార్త

తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. గతంలో జరిగిన జిల్లాల విభజన అశాస్త్రీయంగా ఉందని, దీనివల్ల ప్రజలకు, అధికారులకు పాలనాపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.

ప్రస్తుత జిల్లాలను శాస్త్రీయ పద్ధతిలో సరిచేసేందుకు ఒక ప్రత్యేక కమిటీ

అందుకే, రాష్ట్రంలోని జిల్లాలను శాస్త్రీయ పద్ధతిలో సరిచేసేందుకు ఒక ప్రత్యేక కమిటీని (జ్యుడిషియల్ కమిటీ) ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ కసరత్తు మొదలుపెట్టింది.ప్రస్తుతం మన రాష్ట్రంలో కొన్ని మండలాలు రెండు వేర్వేరు నియోజకవర్గాల పరిధిలోకి వస్తున్నాయి. అలాగే కొన్ని నియోజకవర్గాలు రెండు మూడు జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. దీనివల్ల ప్రభుత్వ పథకాల అమలులో, నిధుల కేటాయింపులో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఉదాహరణకు, ఏదైనా పని కోసం ప్రజలు ఒక జిల్లా ఆఫీసుకి వెళ్తే, ఆ ప్రాంతం మరో జిల్లా పరిధిలోకి వస్తుందని అధికారులు చెబుతున్నారు ఇలాంటి గందరగోళాన్ని తొలగించి, ఒక నియోజకవర్గం మొత్తం ఒకే జిల్లా పరిధిలోకి వచ్చేలా మార్పులు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

గత ప్రభుత్వం 10 జిల్లాలను 33 జిల్లాలకు పెంచిన నేపథ్యం

రాష్ట్రం ఏర్పడినప్పుడు కేవలం 10 జిల్లాలు ఉండగా, గత ప్రభుత్వం వాటిని 33 జిల్లాలకు పెంచింది. ప్రస్తుతం రాష్ట్రంలో 33 జిల్లాలు, 74 రెవెన్యూ డివిజన్లు, 612 మండలాలు ఉన్నాయి. అయితే, ఇంకా కొత్తగా 12 డివిజన్లు, 25 మండలాల కోసం ప్రజల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయి. జోనల్ వ్యవస్థ వల్ల ఉద్యోగుల బదిలీలు, పదోన్నతుల్లో కూడా కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. వీటినన్నింటినీ పరిష్కరిస్తూ, అవసరమైతే జిల్లాల సంఖ్యను తగ్గించడం లేదా సరిహద్దులను మార్చడం వంటి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

జనగణన అయ్యేవరకు సరిహద్దులుమార్చొద్దని కేంద్రం సూచన

అయితే, ఈ మార్పులు చేయడం అంత సులభం కాదు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం దేశవ్యాప్తంగా జనగణన ప్రక్రియను చేపట్టింది. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు జిల్లాల సరిహద్దులు మార్చవద్దని కేంద్రం సూచించింది. ఒకవేళ అత్యవసరంగా మార్పులు చేయాల్సి వస్తే కేంద్రం నుంచి ప్రత్యేక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే జిల్లాల పేర్లు మార్చాలన్నా రైల్వే, పోస్టల్ వంటి కేంద్ర సంస్థల నుంచి అనుమతులు అవసరం. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా పాలనను చేరువ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

సంక్రాంతి పండుగ వేళ

ఉద్యోగులకు గుడ్ న్యూస్

- ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పై సీఎం రేవంత్ ప్రకటన
- రిటైర్డ్, మాజీ అధికారులతో
- జిల్లాల విభజనకు కమిటీ
- ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాల్సింది ఉద్యోగులే!

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

బీఆర్ఎస్అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిమరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉద్యోగుల డైరీ ఆవిష్కరించారు.అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వానికి కొందరు కావాలనే కుట్రపూరితంగా అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. గత పాలకులకు రూ.లక్షా 11 వేల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిగా మార్చారు. తాము ఒక్కొక్కటి సర్దుకుంటూ వెళ్తుంటే చూస్తూ ఓర్వలేక ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారని కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ఫామ్‌హౌజ్‌లో శుక్రాచార్యుడులాంటి వ్యక్తి ఉన్నారని అన్నారు. యజ్ఞాలు చేస్తుంటే మారీచులు అడ్డంకులు సృష్టించినట్లు సృష్టిస్తున్నారని తెలిపారు. పదే పదే ప్రజలు తిరస్కరిస్తున్నా కూడా వారిలో మార్పు రావడం లేదని అన్నారు.

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాల్సింది ఉద్యోగులే

బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులకు వడ్డీలు కట్టుకుంటూ ప్రజలు, రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, మహిళలకు మంచి చేద్దామని ప్రభుత్వం చూస్తుంటే.. ఇప్పుడు కూడా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతీసారి దివాలా తీశామని చెప్పుకున్నా కూడా మనకే ఎక్కువ నష్టమని అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఉద్యోగులకు 1వ తేదీనే జీతాలు వేస్తున్నామని తెలిపారు. తాము నిర్ణయాలు మాత్రమే తీసుకుంటాం.. అమలు చేయాల్సింది ఉద్యోగులే అని సూచించారు. రాష్ట్రంలో రాజకీయ ప్రతినిధులు రెండు వందల మంది ఉంటే.. ఉద్యోగులు పది లక్షల మంది ఉన్నారని చెప్పారు. ఉద్యోగులే కీలకమని అన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావా లన్నా, చెడ్డపేరు తీసుకురావాలన్నా ఉద్యోగుల చేతుల్లోనే ఉందని అన్నారు. ఉద్యోగుల్లో కొంతమందికి నేనంటే ఇష్టం లేకపోయినా.. దయచేసి చెడ్డపేరు తీసుకొచ్చి పని ఎవరూ చేయొద్దని కోరారు. ఇష్టం ఉన్నా.. లేకున్నా మనందరం కలిసి పనిచేయాల్సిందే అని అన్నారు. పెద్ద మనసు చేసుకుని సహకరించాలని కోరారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పదవి వస్తే సంతోషంగా ఉంటుందని అందరూ అనుకుంటారు. కానీ బాధ్యత ఎక్కువ పెరుగుతుందని.. ఒక పార్టీ నేతగా రోజుకు 12 గంటలు పనిచేస్తే సరిపోతుంది. కానీ ప్రభుత్వాన్ని నడపాలంటే ఎక్కువ సమయం కావాలి, అందుకు అనుగుణంగా ఎక్కువ కష్టపడుతున్నామని అన్నారు.

రిటైర్డ్, మాజీ అధికారులతో జిల్లాల విభజనకు కమిటీ

ఉద్యోగులకు మంచి చేయాలనే ఉద్దేశంతో డీఏ ఫైల్‌పై సంతకం చేశాను. సీఎం వస్తున్నారంటే ఏదో వస్తుందని ఆశిస్తుంటారు. అందుకే ఎవరినీ నిరాశ పర్చకుండా డీఏ ఇస్తున్నాం. ఇప్పుడు పెంచుతున్న డీఏ కారణంగా రూ.227 కోట్ల అదనపు భారం ప్రభుత్వంపై పడబోతోంది. అయినా ఉద్యోగుల కోసం ఆలోచించి నిర్ణయం తీసుకున్నాం. ప్రమాద బీమా కూడా కోటి రూపాయలు అమలు చేస్తాం. ఉద్యోగులు అడిగిన సమస్యలు అన్నీ పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నాం. గతంలో జిల్లాల పునర్విభజన అర్థంపర్థం లేకుండా చేశారు. జిల్లాల విభజనను రిటైర్డ్, మాజీ అధికారులతో కమిటీ వేస్తాం. వచ్చిన అభ్యంతాలు అన్నీ పరిష్కరిస్తాం. గతంలో నాలుగు మండలాలతో, ఐదు మండలాలతో జిల్లాలు చేశారు. ఇప్పుడు అలా ఉండదు. శాస్త్రీయంగా జిల్లాల విభజనను చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

సుప్రీంకోర్టు సాక్షిగా రేవంత్ ద్రోహ బుద్ధి బయటపడింది

- సీఎం రేవంత్ రెడ్డి పై మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు
- పోను, పెట్టను అంటూనే రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి సంతకం
- నల్లమల సాగర్‌కు పూర్తిస్థాయిలో సహకరిస్తున్న రేవంత్ రెడ్డి
- పండుగవేళ చంద్రబాబుకు రేవంత్ ఇచ్చిన గిఫ్ట్ ఈ సుప్రీంకోర్టు రిట్!
- ఈ మాత్రంవిషయం మీ న్యాయవాదికి తెలియదా?.
- సుప్రీంకోర్టుకువెళ్తామని నమ్మ బలికిన
- రేవంత్ మాటల ఆంతర్యమేంటి?
- బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు.నీ దుర్మార్గాన్నిప్రజాక్షేత్రంలోఎండగడతాం

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు సంబంధించి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే.దీనిపై మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు .

నల్లమల సాగర్‌కు పూర్తిస్థాయిలో సహకరిస్తున్న రేవంత్ రెడ్డి

నల్లమల సాగర్‌కు పూర్తిస్థాయిలో సహకరిస్తున్న రేవంత్ రెడ్డి నిజస్వరూపం, ద్రోహ బుద్ధి సుప్రీంకోర్టు సాక్షిగా బట్టబయలైందని వ్యాఖ్యలు చేశారు. విచారణ అర్హత లేని పిటిషన్ వేసి ఏపీ ప్రభుత్వం అక్రమంగా పోలవరం నిర్మిస్తోందని మండిపడ్డారు. నాడు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలోనూ రైతులతో ఏపీ ప్రభుత్వం రిట్ వేయించిందని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఉద్దేశపూర్వకంగానే విచారణ అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని మాజీ మంత్రి ఆరోపించారు.

ఈ మాత్రంవిషయం మీ న్యాయవాదికి తెలియదా?.

ఈ మాత్రం విషయం మీ న్యాయవాది, మీ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీకి తెలియదా?. ఈ మాత్రం దానికి నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూటు బూటు వేసుకొని ఢిల్లీ దాకా వెళ్లాలా?' అంటూ హరీష్ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రిగా ఉంటూ తెలంగాణ నీటి హక్కులను ఏపీకి దారాదత్తం చేస్తూ రాష్ట్రానికి రేవంత్ రెడ్డి ద్రోహం చేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. రిట్ ఉపసంహరించుకొని,సివిల్ సూట్ ఫైల్ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్పడం అంటే, పోలవరం- నల్లమల సాగర్ ప్రాజెక్టు కట్టుకోవడానికి ఏపీకి గడువు ఇవ్వడమే అని హరీష్‌రావు విమర్శించారు.

పండుగవేళ చంద్రబాబుకు రేవంత్ ఇచ్చిన గిఫ్ట్ సుప్రీంకోర్టు రిట్

ఏపీ, తెలంగాణతోపాటు మహారాష్ట్ర, కర్ణాటక వాదనలు కూడా వినడం అనేది ఏండ్లు గడిచినా ముగియని కథే అని మాజీ మంత్రి అన్నారు. ఈలోగా ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టు పనులు పూర్తి చేసుకొని, తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తూ అప్పనంగా నీళ్లను తరలించుకుపోతుందని మండిపడ్డారు. సంక్రాంతి పండుగ వేళ చంద్రబాబుకు రేవంత్ ఇచ్చిన గిఫ్ట్ సుప్రీంకోర్టులో వేసిన ఈ బలహీనమైన రిట్ అంటూ మాజీ మంత్రి హరీష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

పోను, పెట్టను అంటూనే రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి సంతకం

పోలవరంనల్లమల సాగర్ విషయంలో ముందు నుంచీ రేవంత్ ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం ఏపీకి పూర్తిగా సహకరిస్తోందని హరీష్ రావు ఆరోపించారు. పోను పోను అనుకుంటూనే రేవంత్ రెడ్డి ఆనాడు ఢిల్లీ మీటింగ్‌కు వెళ్లారని ఎజెండాలో లేదంటూనే బనకచర్లపై చర్చ జరిపారన్నారు. పెట్టబోను అంటూనే సంతకం పెట్టి తెలంగాణ నదీ జలాలకు మరణ శాసనం రాశారంటూ హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు. వేయను అంటూనే కమిటీ వేసి ఏపీ జల దోపిడీకి రెడ్ కార్పెట్ వేశారని ఆరోపణలు చేశారు. టెండర్ చివరి తేదీ అయిపోయాక సుప్రీంకోర్టుకు వెళ్లి నల్లమల సాగర్ ప్రాజెక్టుకు పరోక్షంగా అంగీకారం తెలిపారని మండిపడ్డారు. పస లేని రిట్ వేసి పరిపూర్ణంగా నల్లమల సాగర్‌కు మద్దతు ప్రకటించారంటూ సీఎం రేవంత్‌పై హరీష్ రావు ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు.

సుప్రీంకోర్టుకువెళ్తామని నమ్మ బలికిన

రేవంత్ మాటల ఆంతర్యమేంటి?

తాము నిలదీస్తే బనకచర్లను అడ్డుకుంటామని, సుప్రీంకోర్టుకు వెళ్తామని నమ్మ బలికిన రేవంత్ రెడ్డి, నేడు కావాలనే బలహీనమైన పిటిషన్ వేసి తెలంగాణకు మోసం చేశారని ఆరోపణలు చేశారు. పంచాయతీలు వద్దు, న్యాయస్థానాలు వద్దు కూర్చొని చర్చించుకుందామన్న రేవంత్ రెడ్డి మాటల అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ నీటి హక్కులను గంపగుత్తగా ఏపీకి అప్పచెప్పడమేనా చర్చల లక్ష్యమని నిలదీశారు. తెలంగాణలోని కృష్ణా, గోదావరి నదులపై చంద్రబాబు, ఆంధ్రా ప్రభుత్వం అడ్డుకోని ప్రాజెక్టులు ఏమైనా ఉన్నాయా? అని ప్రశ్నిస్తూ.. అలాంటి చంద్రబాబుతో దోస్తీ కట్టి, తెలంగాణకు తీరని అన్యాయం చేసేందుకు సిద్ధమైన రేవంత్ రెడ్డిని తెలంగాణ సమాజం క్షమించదని హరీష్ రావు హెచ్చరించారు.రేవంత్ రెడ్డి నీ గురు దక్షిణ కోసం తెలంగాణకు ద్రోహం చేస్తుంటే తెలంగాణను సాధించిన బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. నీ దుర్మార్గాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతాం. తెలంగాణ నీటి హక్కుల కోసం పోరు చేస్తాం' అంటూ మాజీ మంత్రి హరీష్ రావు వార్నింగ్ ఇచ్చారు.

జిల్లాల విభజనలో ఆ జిల్లాలనుముట్టుకుంటే అగ్గిపుట్టిస్తాం!

- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు - ప్రత్యేకించి జిల్లాల పేర్లు ప్రస్తావిస్తూ వాటి జోలికి పోవద్దని హెచ్చరి - కకేసీఆర్ పాలమూరును మైగ్రేషన్ జిల్లా గా కాక ఇరిగేషన్ జిల్లాగామార్చారు

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణలో జిల్లాల పునర్విభజన చుట్టూ రాజకీయం నడుస్తోంది. బీఆర్ఎస్ హయాంలో చేసిన జిల్లాల పునర్విభజనలో సమస్యలు ఉన్నాయని ప్రభుత్వం చెబుతోంది. జిల్లాల పునర్విభజన కోసం ప్రజల నుంచి డిమాండ్లు వస్తున్నాయని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఈ అంశం పైన న్యాయమూర్తి అధికారులతో కమిటీ వేస్తామని ప్రకటించారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేసారు. ప్రత్యేకించి జిల్లాల పేర్లు ప్రస్తావిస్తూ వాటిని ముట్టుకుంటే అగ్గి పుట్టిస్తామని హెచ్చరించారు.మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు. కేసీఆర్ నాయకత్వంలో అన్ని పట్టణాలను అభివృద్ధి చేశామని చెప్పారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఏ అభివృద్ధి జరగలేదని, పంచాయతీలకు ట్యాంకర్లలో నీరు, ట్రాక్టర్లలో డీజిల్ కూడా లేకుండా పోయిందని విమర్శించారు. పంచాయతీ ఎన్నికల్లో 40 సీట్లు వచ్చిన బీఆర్ఎస్‌కు మున్సిపల్ ఎన్నికల్లో మరింత మెరుగైన ఫలితాలు వస్తాయని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం కుంటుపడేసిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో రూ.73 వేల కోట్లతో రైతు బంధు పథకం తెచ్చామని వివరించారు. కాంగ్రెస్ గత పథకాలను నిలిపివేసిందని ఆరోపించారు. గత రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరికీ న్యాయం చేయలేదని మండిపడ్డారు. అదే విధంగా జిల్లాల పునర్విభజన పైన జరుగుతున్న చర్చను కేటీఆర్ ప్రస్తావించారు.వనపర్తి, గద్వాల, నారాయణపేట జిల్లాలను తొలగిస్తామని ఓ మంత్రి చెబుతున్నారని, జిల్లాలను ముట్టుకుంటే అగ్గిపుట్టిస్తామని కేటీఆర్ హెచ్చరించారు. అదే సమయంలో పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో రూ.30 వేల కోట్లు ఖర్చు చేసి 90 శాతం పనులు పూర్తి చేశామని చెప్పారు. మిగిలిన 10 శాతం చేయడం కాంగ్రెస్‌కు చేతకావడం లేదని కేటీఆర్ విమర్శించారు. గతంలో కేసీఆర్ హయాంలో పాలమూరును మైగ్రేషన్ జిల్లా కాకుండా ఇరిగేషన్ జిల్లాగా మార్చారని కేటీఆర్ వివరించారు. పాలమూరుకి వస్తున్న రేవంత్. జిల్లాలకు ఏ ప్రాజెక్టులు తెచ్చారో? చెప్పాలని తాము తెచ్చినవి ఎందుకు వెళ్లిపోయాయో చెప్పాలని డిమాండ్ చేసారు. వచ్చే ఎన్నికల్లో కొడంగల్‌తో పాటు పాలమూరులో అన్ని స్థానాల్లో కాంగ్రెస్‌ను పండపెట్టి తొక్కి గెలుస్తామంటూ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

నిష్పక్షపాతంగాపనిచేస్తున్నఅధికారుల పై తప్పుడు ప్రచారం సరికాదు

- మీడియాతో తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు - రాజకీయ విభేదాలు ఏమైనా ఉంటే రాజకీయంగానే ఎదుర్కోవాలి
- సోషల్ మీడియా వేదికల ద్వారా అసత్య కథనాలను ప్రచారం

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

ప్రభుత్వంలోని పెద్దలు, ఐఏఎస్ అధికారులపై కొన్ని రోజుల కిందట మీడియాలో జరిగిన ప్రచారం సరికాదని తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారుఆ ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వంలో నిష్పక్షపాతంగా పనిచేస్తున్న అధికారులపై తప్పుడు ప్రచారం చేయడం సరికాదని మంత్రి మీడియాతో అన్నారు. ఇది మంచి సంస్కృతి కాదని, ఇలాంటి ప్రచారాలను దయచేసి ప్రోత్సహించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.మీడియా, సోషల్ మీడియా వేదికల ద్వారా అసత్య కథనాలను ప్రచారం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్న ఈ సమయంలో విషపూరిత ప్రచారం చేయడం సముచితం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. రాజకీయ విభేదాలు ఏమైనా ఉంటే రాజకీయంగానే ఎదుర్కోవాలని సూచించారు. కానీ అబద్ధపు ప్రచారాలు చేయడం మంచిది కాదని హితవు పలికారు. ఒక ప్రధాన టీవీ ఛానల్‌లో ఈ ప్రచారం జరగడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ముగ్గుల పోటీకి చక్కని స్పందన

నిలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 12:

నారాయణఖేడ్ పట్టణ శివారులోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ మహిళలు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సతీమణి జయశ్రీ రెడ్డి,పద్మశాలి మహిళా విభాగం సభ్యులు వ్యవహరించారు.ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి 5,111 రూపాయలు ఐశ్వర్య, రేణుక,శిల్ప ముక్త రెండవ బహుమతి 3,111 రూపాయలు పూజ, వైష్ణవి, హేమలత,అరవిందమూడవ బహుమతి 2,111 చైత్రిక,కృష్ణవేణి,సునీత,కావేరిలు గెలుచుకున్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సలేషన్ బహుమతిని ఆలయ నిర్వాహకులు అందజేశారు. కార్యక్రమం అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భక్త మార్కండేయ ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యువత తలుచుకుంటే దేశాన్ని మార్చవచ్చని వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించిన గొప్ప సంఘ సంస్కర్త స్వామి వివేకానంద

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:

127 - రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీ నగర్ లో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ (జీడిమెట్ల), ఎన్టీఆర్ ట్రస్ట్ సంయుక్త సహకారంతో నిర్వహించిన స్వామి వివేకానంద 163 వ జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన 20వ రక్తదాన శిబిరంలో రక్తదాతలను ఎమ్మెల్యే గారు అభినందించి సర్టిఫికెట్లను, మెమంటోలను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.....యువత తలుచుకుంటే దేశాన్ని మార్చవచ్చని వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించిన గొప్ప సంఘ సంస్కర్త స్వామి వివేకానంద అని, స్వామి వివేకానంద చూపిన మార్గంలో ప్రతీ ఒక్కరూ నడిచి దేశ ఐక్యత , సమగ్రతకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకులు జల్దా లక్ష్మీనాథ్, సభ్యులు శ్రీనివాస్, తిమ్మయ్య, నవీన్, రాజిరెడ్డి, ఎల్లయ్య, సందీప్, ఆనంద్, రాజు, విజయ్, ఆంజనేయులు, కార్తీక్ గౌడ్, బాలు నేత, సతీష్ గట్టోజి, వరప్రసాద్, అల్లావుద్దీన్, సోను తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారిని కలిసిన కుత్బుల్లాపూర్ టియూడబ్ల్యూజే హెచ్-143 నూతన కార్యవర్గం

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ టియూడబ్ల్యూజే హెచ్-143 నూతన కమిటీ వారు ఈ రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని షాపూర్ నగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపుర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే హెచ్ -143 రాష్ట్ర నాయకులు శివాజీ, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాల, కుత్బుల్లాపూర్ టియుడబ్ల్యుజే హెచ్ 143 నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణరెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నాలేటి మాధవరెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, ఉపాధ్యక్షులు బాన్సువాడ వెంకటేష్, జాయింట్ సెక్రటరీ ఎర్రం గుప్తా, కార్యవర్గ సభ్యులు పి శివ, ఎన్ శివ, రవీందర్, ప్రసాద్ గుప్తా, కె ప్రసాద్ తదితర జర్నలిస్టు పాల్గొన్నారు. తదనంతరం ప్రజాజ్వాల తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను స్థానిక జర్నలిస్టుతో కలిసి ఆవిష్కరించారు.

ఈ నెల 18న మేడారంలో కేబినెట్ సమావేశం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఈ నెల 18న మేడారంలో కేబినెట్ సమావేశంతెలంగాణ కేబినెట్ సమావేశం ఈ నెల 18న మేడారంలో జరిగే అవకాశం ఉంది. సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మేడారంలోనే ఈ సమావేశాన్ని నిర్వహించనున్నారు. 18వ తేదీ ఉదయం ఖమ్మం నగరంలో మున్సిపల్ ఎన్నికల ప్రచార సభ అనంతరం, మధ్యాహ్నం మేడారంలో కేబినెట్ భేటీ జరిగే అవకాశం ఉంది. రాత్రి మేడారంలోనే సీఎం రేవంత్ రెడ్డి బస చేయనున్నారు. 19వ తేదీ ఉదయం సమ్మక్క-సారలమ్మ నూతన ప్రాంగణాలను ప్రారంభించనున్నారు.

ఘనంగా నిమ్మలరామకృష్ణగౌడ్ జన్మదిన వేడుకలు పలుసేవా కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

హాఫీజ్ పేట్ డివిజన్ కి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ జన్మదినము ను పురస్కరించుకొని హాఫీజ్ పేట్ పారిశుధ్య కార్మికులకి చీరల పంపిణీ, సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమం లను నిర్వహించారు. అనంతరం నిమ్మల అరుణ, శాంతి రామకృష్ణ గౌడ్ ల అద్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. పోటీ లో గెలిచిన విజేతలకి మొదటి బహుమతి గా మిక్సర్ గ్రైండర్ ను పుష్ప, రెండవ బహుమతి గా ప్రేజర్ కుక్కర్ ను సురేఖ, మూడవ బహుమతి మినీ ప్రేజర్ కుక్కర్ ను వాణి లకి అందజేశారు. పోటీలో పాల్గొన్న మహిళలకి చీరలు పంపిణీ చేయడం జరిగింది. ముగ్గుల పోటీలలో పాల్గొన్న చిన్నారుల కి టిఫిన్ బాక్స్ లను బహుమతులు గా అందించారు. అనంతరం నిమ్మల రామకృష్ణగౌడ్ చే కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కరించి మిత్రులు, శ్రేయోభిలాషులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మల వేణు గోపాల్ పటేల్, అరుణ, శాంతి రామకృష్ణ గౌడ్, మేరాజ్, రాజు, నదీం, విఠల్, విజయ్, సోమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

శేరిలింగంపల్లి లో యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిర్వహణ నను శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 106వ డివిజన్ లోయువజన కాంగ్రెస్ అద్వర్యంలో కార్యవర్గ సమావేశము జరిగింది. ఈ సమావేశంలో యువకాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో పార్టీ బలోపేతం, సభ్యత్వ విస్తరణ, యువత సమస్యలు, స్థానిక ప్రజలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై నాయకులు చర్చించారు. యువతను రాజకీయాల్లో చురుకుగా పాల్గొనాలని, ప్రజల సమస్యలు తెలుసుకొని పార్టీ ఆలోచనలు ఇంటింటికి చేరేలా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాబోయే కార్యక్రమాలపై కూడా సమావేశంలో వివరంగా చర్చ జరిగింది. కార్యక్రమం ముగింపులో నాయకులు ఐక్యతతో పనిచేస్తామని, యువత శక్తిని ప్రజాసేవకు వినియోగించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో రంగారెడ్డి డిస్ట్రిక్ట్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బడే సాబ్ శేరిలింగంపల్లి ఇంచార్జి జకేర్ ,అసెంబ్లీ ప్రెసిడెంట్ మోసిన్, డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ , కే. మహేందర్ డివిజన్ ప్రెసిడెంట్, తదితరులు పాల్గొన్నారు.

తూమార్ చెరువు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి

- అధికారులను ఆదేశించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్,
- ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:

ఈరోజు జిహెచ్ఎంసి కొంపల్లి సర్కిల్ పరిధి దూలపల్లి డివిజన్లోని తూమార్ చెరువును బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వివిధ శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో అన్యాక్రాంతమవుతున్న చెరువు ప్రాంతాన్ని, తూము పూడ్చివేతను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చెరువులోని కొంత ప్రాంతాన్ని కొందరు వ్యక్తులు రాత్రి సమయంలో మట్టి పోసి పూడ్చి వేస్తున్నారని తద్వారా చెరువు అలుగు పారడంతోపాటు క్రింద ఉన్న తూమును పూడ్చివేయడం వల్ల చెరువులో అధికంగా ఉన్న నీరు రోడ్డు పై పారుతుందని మరోపక్క స్మశాన వాటికలోకి చెరువులోని నీరు చేరడం వల్ల దహన సంస్కారాలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలవకుండా సమస్యకు ప్రత్యామ్నాయ మార్గం చూపి తాత్కాలిక మరమ్మత్తులతో పాటు ప్రణాళికా బద్ధంగా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖలతో పాటు వివిధ శాఖల అధికారులు, మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, నాయకులు బూర్గుబావి సత్యనారాయణ, చింతల దేవేందర్, రవీందర్ యాదవ్, డప్పు కిరణ్, వెంకటేష్, దుర్గా అశోక్, రాజు, లక్ష్మణ్, రాకేష్, మహేష్, శ్రీకాంత్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ పట్టణ బీసీ విభాగం జనరల్ సెక్రటరీగా నర్సింహా: డాక్టర్ మెతుకు ఆనంద్

నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ఈరోజు వికారాబాద్ పట్టణంలోని తన నివాసంలో పట్టణ బి ఆర్ఎస్ పార్టీ నాయకులతో సమావేశమైన వికారాబాద్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ . సమావేశంలో భాగంగా నాయకులు నర్సింహ గారిని పట్టణ బిసి విభాగం జనరల్ సెక్రటరీలి గా నియమించారు.ఈ సందర్భంగా.. నాయకులు నర్సింహ కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ మెతుకు ఆనంద్ .. సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలని ఎప్పటికప్పుడు బి ఆర్ఎస్ పార్టీ తరుపున ప్రజలకు వివరించాలని, వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ అనంత్ రెడ్డి, సీనియర్ నాయకులు బూరుగుపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆర్. మల్లేశం, మంచన్పల్లి సురేష్, పట్టణ జనరల్ సెక్రెటరీ గాండ్ల మల్లికార్జున్, పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు సుభాన్ రెడ్డి, పట్టణ మైనారిటీ

విభాగం అధ్యక్షులు ముర్తుజా ఆలీ, పట్టణ ఎస్సీ విభాగం అధ్యక్షులు రమణ, పట్టణ బిసి విభాగం అధ్యక్షులు కిషోర్, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు గిరీష్ కొఠారి, నాయకులు షఫీ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద 164 వ జయంతి ఘనంగా నేషనల్ యూత్ డే వేడుకలు

- పాల్గొన్న శేరిలింగంపల్లి బీజేపీ ఇంచార్జీ రవి కుమార్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

స్వామి వివేకానంద 164 వ జయంతి సందర్భంగా మదీనాగూడ మైత్రి నగర్ కమాన్ వద్ద గల స్వామి వివేకానంద విగ్రహానికి హాఫీజ్ పెట్ డివిజన్ అధ్యక్షులు జితేందర్ ,మియాపూర్ డివిజన్ అధ్యక్షుల ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి నివాళు లర్పించిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువకులందరికి నేషనల్ యూత్ డే శుభాకాంక్షలు తెలిపారు, మన దేశానికి యువత అమూల్యమైన సంపద, దేశ అభివృద్ధి లో కీలక పాత్ర యువతదే అని అన్నారు,అతి చిన్న వయస్సులో 1893 లో స్వామి వివేకానంద పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రిలీజియన్స్ లో ప్రసంగించి మన దేశ సంస్కృతిని తత్వాన్ని ప్రవేశ పెట్టిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు, ఆయన మనకు ఉపదేశించిన వాఖ్యాలు కెరటం నాకు ఆదర్శం .. లేచి పడుతున్నందుకు కాదు పడినా కూడా లేస్తున్నందుకు, ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు, ఉక్కు సంకల్పం కలిగిన యువత, మందలో ఉండకు వందలో ఉండటానికి ప్రయత్నించు..ఇలాంటి గొప్ప సూక్తులు ఇప్పటికీ స్ఫూర్తి ని అందిస్తూనే ఉన్నాయన్నారు, మనమందరం ఆ యువ వయస్సు నుండి వచ్చిన వాళ్ళమే ప్రతి అడుగు ప్రణాళికాబద్ధంగా తెలివిగా ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు,ఈ వయస్సులో మనం ప్రశ్నించే గుణం అమర్చుకోవాలని, దేశ సామాజిక సంస్కరణలు, దేశ అభివృద్ధి యువత చేతుల్లో ఉందన్నారు, దేశంలోని యువత లేకుండా మనం మార్పులు, పురోగతి సాధించలేమని ,ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే

యువతరం భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు, ఒక గోల్ ను ఎంచుకుని ఏకాగ్రతతో దానిని సాధించేవరకు ప్రయత్నిస్తూనే ఉండాలన్నారు,ఈ కార్ర్యమంలో నాయకులు నాగేశ్వర్ గౌడ్, మహేష్ యాదవ్, మాణిక్ రావు, అజిత్ సేనాధిపతి,కోటేశ్వరరావు ,మనోహర్, శ్రీధర్ గౌడ్, విష్ణు ,సత్యనారాయణ రాజు,రవి గౌడ్, రమణయ్య సురేష్, శ్రీనివాస్ యాదవ్ ,, గణేష్ ముదిరాజ్, రాజేష్ గౌడ్, వర ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, శివారెడ్డి , విజయేందర్ , పట్టాభిరామ్ శివరాజ్ ముదిరాజ్, వినోద్ యాదవ్ , పవన్, బాబు ముదిరాజ్ , రాము , మహేందర్ యాదవ్ ,ప్రసాద్, రాము యాదవ్ , నగేష్, రెడ్డమ్మ, సాయి,శ్రీనివాస్, నవీన్, రాజు , శ్రీను నాయక్, చందు తదితరులు పాల్గొన్నారు.

బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించండి: డాక్టర్ మెతుకు ఆనంద్

నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఇంటింటికి బి ఆర్ఎస్ కార్యక్రమంలో ఈరోజు వికారాబాద్ మున్సిపాలిటీ లోని 32 వ వార్డు శివరాం నగర్ కాలనీ లో పర్యటించడం జరిగింది.పర్యటనలో భాగంగా వార్డులో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈరోజు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ప్రజలందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు.స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈరోజు ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది దాని పేరే ఇంటింటికి బి ఆర్ ఎస్.బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి ఇంటికి ఏమేమి సంక్షేమ ఫలాలు అందడం జరిగింది, ప్రతి వార్డులో అభివృద్ధి ఏ విధంగా జరిగింది, సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఏ విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది అనే విషయాలను తెలియజేయాలనే ముఖ్య ఉద్దేశంతో ఇంటింటికీ బి ఆర్ ఎస్ అనే కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది. ఇంటింటికి బి ఆర్ ఎస్ కార్యక్రమంలో భాగంగా మొట్టమొదటగా వికారాబాద్ మున్సిపాలిటీ లోని 32 వ వార్డు శివరాం నగర్ కాలనీ లో పర్యటించడం జరిగింది. ఇక్కడ గమనిస్తే వార్డులో చెత్త ఎక్కడికక్కడ కుప్పలు కుప్పలుగా నిండిపోయింది. వార్డు ప్రజలను అడిగితే... "ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న మమ్మల్ని కోపగించుకుంటున్నారే తప్పా చెత్త మాత్రం తీసుకుపోవడం లేదు" అని వారు వాపోతున్నారు.వార్డులో మురుగు నిండిపోయింది, త్రాగే నీరు రాక జనాలు ఇబ్బంది పడుతున్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మీతో నేను కార్యక్రమం ద్వారా అన్ని శాఖల అధికారులను వెంట తీసుకుని, ప్రతి వార్డులో పర్యటించి, సమస్యలు తెలుసుకుని వెంటనే వాటిని పరిష్కరించడం జరిగింది.ప్రజలు గమనించాలి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడో సంవత్సరం నడుస్తున్నా ఏ ఒక్క నాయకుడైన మీ ఇంటి ముందుకు వచ్చి చెత్త సమస్య, నీటి సమస్య, విద్యుత్ సమస్య లాంటివి ఏమైనా ఉన్నాయా అని అడుగుతున్నారా..? దొంగ హామీలు, అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు అడగడానికి మీ ముందుకి వస్తుంది కాబట్టి దయచేసి

ప్రజలు గమనించాలి.6 కెసిఆర్ ప్రభుత్వంలో పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా పట్టణంలోని ప్రతి గల్లీలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించడంతో పాటు.. వాకింగ్ ట్రాక్ లు ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయడం జరిగింది.ఇప్పుడు అవన్నీ కూడా సరైన నిర్వహణ లేక మరుగున పడుతున్నాయి.ప్రజలందరూ గమనించాలి మీ వార్డుల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహిస్తున్నారా..? ఒకవేళ వాకింగ్ ట్రాక్ లు లేదా ఓపెన్ జిమ్ లు ఉంటే అవి వాడుకలో ఉన్నాయా..? మీకు ఏ నాయకుడు అందుబాటులో ఉంటాడు, మీ సమస్యల పరిష్కారానికి సత్వరమే స్పందిస్తాడు అనే విషయాలను ప్రజలు దయచేసి ఆలోచించండి. రేపు వికారాబాద్ పట్టణంలో మున్సిపాలిటీకి సంభందించిన ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించబోతున్నాము. ఈ సమావేశానికి మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరు కాబోతు న్నారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలి అని కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,
ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి
మల్లు భట్టి విక్రమార్క

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఎండి గణపతి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. అధికారులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్. సి., ఎస్. టి., బి. సి రెసిడెన్షియల్ పాఠశాలలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు.ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు. పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పనితీరు పురోగతిపై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం విషయంలో జిల్లా కలెక్టర్లు అలసత్వం ప్రదర్శించ కూడదని, పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలతో పాఠశాలలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు, సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో 4 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు కాగా, సంబంధిత పాఠశాలలకు భూమిని కేటాయించడం జరిగిందని, టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. వికారాబాద్, కొడంగల్ నియోజకవర్గం ల లో పనులు మొదలు అయ్యాయని,మిగతా రెండు అగ్రిమెంట్ దశ లో ఉన్నాయని, పాఠశాలల పనులు కూడా త్వరితగతిన మొదలుపెట్టి వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థా నిక సంస్థ లు అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, మున్సిపల్ కమిషనర్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నరేంద్ర మోదీ పథకాలు.. అందిస్తాయి విజయాలు

-మున్సిపాలిటీలో గెలుపే లక్ష్యంగా ముందడుగు..
-కౌన్సిలర్ గా పోటీ చేసేవాళ్లు దరఖాస్తులు చేసుకోవచ్చు..
-ఇక్కడ అమలు చేస్తున్న పథకాలన్నీ మోదీ అందించినవే..
-మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ..
-ఏబి కాంప్లెక్స్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఎంపీ

నీలగిరి వార్త ప్రతినిధి
షాద్ నగర్ 12/01/2026

అమృత ద్వారా తాగునీటిని ఇచ్చాడు.. రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్న బియ్యం తినిపిస్తున్నాడు.. ముద్ర ద్వారా చిన్న వ్యాపారులకు రుణాలు అందిస్తున్నాడు.. పల్లెల అభివృద్ధికి పంచాయతీలకు నిధులు కేటాయిస్తున్నాడు.. మొత్తం చేస్తున్నది మోడీ అయినప్పటికీ అప్పుడు బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ తామే చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారు.. ఇకనైనా నిజం గుర్తించండి.. భారతీయ జనతా పార్టీని గెలిపించండి.. అంటూ మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఏబి కాం ప్లెక్స్ లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం పురపాలికలను, గ్రామాలను ఎంతగానో అభివృద్ధి చేస్తుందని గుర్తు చేశారు. రైతులకు కావలసిన అవసరాలు తీర్చడంతో పాటు రహదారుల నిర్మాణం పెద్ద ఎత్తున చేపడుతుందని అన్నారు. జాతీయ రహదారులు సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకోవడానికి ఎన్డీఏ ప్రభుత్వమే కారణమని అన్నారు. ఇక్కడ తమ ప్రభుత్వం లేకపోయినా తెలంగాణ ప్రాంతాన్ని కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల అభివృద్ధి చేసిందని పేర్కొన్నారు. దీనిని ఇంటింటికి తీసుకువెళ్లవలసిన బాధ్యత నేతలు, కార్యకర్తలపై ఉందని ఆమె స్పష్టం చేశారు.

ఆశీస్సులు ఇవ్వండి..

భారతీయ జనతా పార్టీ నుంచి మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు షాద్ నగర్ ప్రజలు ఆశీస్సులు అందించి ఘనవిజయాన్ని ఇవ్వాలని ఎంపీడీకే అరుణ కోరారు. కౌన్సిలర్గా నిలబడాలనుకునే వ్యక్తులు ఈ నెల 16వ తేదీలోపున దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు చెప్పాలని, కాంగ్రెస్, బీఆర్ఎస్ లు ప్రజలను ఎలా మోసం చేస్తున్నాయో బయటపెట్టాలని ఆమే సూచించారు. క్షేత్రస్థాయిలో తమ పార్టీ నుంచి గెలిచిన సర్పంచులను బలవంతంగా భయపెట్టి అధికారం ఉందని అహంకారంతో కాంగ్రెస్లో చేర్చుకుంటున్నారని ఆరోపించారు. ఈసారి పురపాలికలో ఘనవిజయాన్ని అందించి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. నేతలు అంతే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఛలో ఖమ్మం వాల్ పోస్టర్లు విడుదల

- భారత కమ్యూనిస్ట్ పార్టీ జనవరి 18వ తేదీన ఖమ్మం లో భారీ బహిరంగ సభ జయప్రదం చేయండి.- సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్

నీలగిరి వార్త ప్రతినిధి
(టి. రమేష్) కుత్బుల్లాపూర్:

భారత కమ్యూనిస్ట్ పార్టీ శత వసంత ఉత్సవల ముగింపు భారీ బహిరంగ సభ జనవరి 18వ తేదీన ఖమ్మంలో జరగనుంది. ఆ బహిరంగ సభకు సంబందించిన గోడ పత్రాలు సిపిఐ ఆధ్వర్యంలో నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద విడుదల చేయడం జరిగింది. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశ సంపూర్ణ స్వాత్రంత్రం కావాలని కోరిన మొటమొదటి రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ అన్ని గుర్తు చేశారు. ఎంతోమంది అమరవీరుల త్యాగలతో భారత దేశం ఏర్పాటు అయింది అన్ని, కానీ కొంత మంది చరిత్రను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అని వారు అన్నారు. ఎవ్వరు ఎన్ని చేపిన పేద ప్రజల గుండెలో ఎప్పటికి భారత కమ్యూనిస్ట్ పార్టీ ఉంటుంది అన్ని, అనునిత్యం పేద ప్రజల కోసం సిపిఐ పోరాటం చేస్తుంది అన్ని వారు అన్నారు. కనుక జనవరి 18వ తేదీన జరిగే సిపిఐ

శత వసంతల ముగింపు సభ ఛలో ఖమ్మం పెద్ద ఎత్తున లక్షలది మంది ప్రజలు కార్యకర్తలు పాల్గోని జయప్రదం చేయాలనీ, ఈ భారీ బహిరంగ సభకు నలపై దేశాల నుండి కమ్యూనిస్ట్ నాయకులు వస్తారు అన్ని కనుక భారీ సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు హాజరై బహిరంగ సభను జయప్రదం చేయాలనీ వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆశి. యాదయ్య, పొన్నకంటి దస్తగిరి, దుర్గయ్య, నర్సమ్మ, భాగ్యమ్మ, మహేష్, కృష్ణ, యాదమ్మ, సత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హయత్ నగర్ నారాయణ పాఠశాల ఈ ఛాంప్స్ లో సంక్రాంతి పండగ సంబరాలు

హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 12):

హయత్‌నగర్ నారాయణ పాఠశాల ఈ ఛాంప్స్ లో సంక్రాంతి పండగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, ప్రత్యేకంగా ఈ ఛాంప్స్ విభాగంలో నిర్వహించిన టీచర్స్ ట్రేనింగ్ కార్యక్రమం విజయవంతంగా జరుపుకున్నారు. ఈ సంధర్భంగా గంగిరెద్దులు, బసవన్నలు, రథం ముగ్గులు రంగవల్లులు, సాంప్రదాయ నృత్యాలు, పంతంగి పోటీలు, హరిదాసు వేషదారణలు, బోగి మంటలు, విద్యార్థులు ఉపాధ్యాయులు అట్టహాసంగా పాల్గోని శోభాయమానంగా ప్రాంగణం పల్లెటూరి వాతవరణంగా తలపించింది. సంక్రాంతి పండగ అంగరంగవైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జి.ఎం గోపాల్ రెడ్డి, ఎ.జి.యం రవీంధ్రబాబు, ఆర్ అండ్ డి మహేశ్వరి, వివిధ శాఖల జోన్ , కో. ఆరినేటర్స్ దివ్య, భవాని, గాయత్రీ మరియు ప్రిన్సిపాల్స్ వైస్ ప్రిన్సిపాల్స్, హెచ్ ఒ డీ,లు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా పి జె ఆర్ జయంతి వేడుకలు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మాజీ మంత్రి పీ జే ఆర్ జయంతి వేడుకల సందర్భంగా చందా నగర్ లోని పీ జె ఆర్ విగ్రహం వద్ద శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి. జగదీశ్వర్ గౌడ్, ఎంబిసి చైర్మెన్ జెరిపేటి జైపాల్ లు ఆయన విగ్రహం కి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. పేదల పక్షపాతి గా సహోసో పే పోరాటాలు చేసి ప్రభుత్వం కీ వారి సమస్యల ను వివరించి ప్రభుత్వం నుండి వారికి సహాయ సహకారాలు అందించిన కార్మిక నేత , మంత్రి పీజేఆర్ అని పేదలకి గృహ వసతి కల్పించడం, ఇళ్ళ పట్టాలు ఇప్పించడం లో విశిష్ట సేవలను స్మరించుకుంటూ ఆయనకి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ గౌడ్, రామ కృష్ణ, శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

యువతే దేశ భవిష్యత్తు.. రాజకీయాలకతీతంగా వారిని ప్రోత్సహించాలి : మధుయాష్కి గౌడ్

ఎల్బీ నగర్ నీలగిరి వార్త (జనవరి12)

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మేరా యువభారత్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని స్టేట్ యూత్ సర్వీసెస్ కాన్ఫరెన్స్ హాల్లో నేషనల్ యూత్ డే వేడుకలకు మంత్రి వాకిటి శ్రీహరి తో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వివేకనంద స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. యువతనే దేశ భవిష్యత్తు అని, రాజకీయాలకతీతంగా యువతను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి , క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారు యువతను ప్రోత్సహించి, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపుని కల్పించేలా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి వారిలో నైపుణ్యాలను వెలికి తీసేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. . కేంద్ర ప్రభుత్వం కూడా స్కిల్ యూనివర్సిటీ లాంటి సంస్థలకు నిధులు కేటాయించి యువతను ప్రోత్సహించాలని సూచించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఎండీ సోనీ బాలాదేవి గారు, యూత్ ఆఫీసర్ ఐజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పేదల పెన్నిధి పి జె ఆర్ జయంతి వేడుకలు

మాదాపూర్ నీలగిరి వార్త :

మాజీ మంత్రి పీ జే ఆర్ జయంతి వేడుకల సందర్భంగా మాదాపూర్ లో నీ అయ్యప్ప సొసైటీ లేబర్ అడ్డా వద్ద నూకల ప్రేమ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పీ జె ఆర్ విగ్రహం కి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేదల పక్షపాతి గా సహోసోపేత పోరాటాలు చేసి ప్రభుత్వం కీ వారి సమస్యల ను వివరించి ప్రభుత్వం నుండి వారికి సహాయ సహకారాలు అందించిన కార్మిక నేత , మాజీ మంత్రి పీజేఆర్ అని పేదలకి గృహ వసతి కల్పించడం, ఇళ్ళ పట్టాలు ఇప్పించడం లో విశిష్ట సేవలను స్మరించుకుంటూ ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అశోక్,బాల్ రాజు , రాజవేల్లి, జెగన్, జలవేంకటేష్, సుధాకర్, సర్దార్,విజయ్ , రాము స్వామి , ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద ఆశయాలే ప్రజాసేవకు పునాది- కుమ్మరి రాజు

మల్కాజిగిరి నీలగిరి వార్త

స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా, వివేకానంద రైసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వీధి నంబర్ 28లో వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద రైసింగ్ సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానందుడు ప్రతి యువకుడికి స్ఫూర్తిదాయకమైన మహా పురుషుడని పేర్కొన్నారు. యువత తమలోని శక్తిని గుర్తించి, తమ కలలను సాకారం చేసుకునే దిశగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. రామకృష్ణ మఠ స్థాపన ద్వారా 'మందలో ఒకరిలా కాకుండా వందలో ఒకరిలా ఉండాలి' అనే భావనను యువతలో నాటిన గొప్ప ఆధ్యాత్మిక నాయకుడు స్వామి వివేకానందుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివేకానంద రైసింగ్ సొసైటీ ప్రతినిధులు మహమ్మద్ రషీద్, జంగాల శ్రీరామ్ యాదవ్, నవీన్, పవన్, అభిరామ్, మహేష్ , పరశురాం, సాంబరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



స్వామి వివేకానందుని జయంతి వేడుకల్లో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:

మహనీయుడు, మహా మేధావి అయినటువంటి స్వామి వివేకానందుని జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని 281 డివిజన్ రంగారెడ్డి నగర్ లో వల్లెపు వేణు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మన దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన మేధావి అని, యువతకు ఆదర్శవంతుడు స్వామి వివేకానందుడు అని, స్వామి వివేకానంద జీవితం ఈనాటి యువతరానికి మార్గదర్శకమని అన్నారు. అలాగే స్వామి వివేకానంద జయంతిని నేషనల్ యూత్ డే గా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం అక్కడ ఉన్న నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మోటే శ్రీనివాస్ యాదవ్, బాలరాజ్, గరికి రమేష్, రమేష్ మంజుల్కర్, షాకీర్, బండారి నారాయణ, అరవ వెంకట్, మల్లం శ్రీనివాస్ గౌడ్, తోకల శ్రీనివాస్, రమణారెడ్డి, శంకర్ గౌడ్, నాగన్న, జ్ఞానేశ్వర్ రెడ్డి, పరుసు వేణు, బస్తీ పెద్దలు సంతోష్ గారు, యాదిరెడ్డి, వెంకటేష్, గోపాల్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

టీ డబ్ల్యూ జే ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన దామెర జగదీశ్వర్ గుప్తా

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్)
కుత్బుల్లాపూర్:

మేడ్చల్ మల్కాజిరి జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ 35 మహాసభల సందర్భంగా జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా మేడ్చల్ మల్కాజిరి జిల్లాకు చెందిన దామెర జగదీశ్వర్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర కమిటీ ధ్రువీకరించింది. గతంలో మేడ్చల్ మల్కాజిరి జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ సంఘ సభ్యుడిగా పనిచేసిన జగదీశ్వర్ గుప్తా ఇకనుండి రాష్ట్ర కమిటీ కౌన్సిల్ సభ్యుడిగా కొనసాగనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముందుగా తనను జాతీయ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర సంఘానికి కృతజ్ఞతలు తెలిపారుతనపై నమ్మకంతో తనను జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నుకున్నందుకు కౌన్సిల్ సభ్యుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. జిల్లా స్థాయి జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే విస్తృత స్థాయి సంఘ సమావేశాలలో పాల్గొని సంఘం నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా జిల్లాస్థాయిలో సంఘం బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

వ్యక్తిగత శుభ్రతతోపాటుపరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:జనవరి 12

మునగాల:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 12వ తారీకు నుండి 17 వ తారీకు వరకు ఆరు రోజులపాటు ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్న ఆదేశాలమేరకు మునగాల గ్రామంలోగ్రామపంచాయతీ కార్యదర్శి టి,చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఇంట్లో చెత్తబుట్టలను ఏర్పాటు చేసుకొని చెత్తబుట్టల్లోనే వేయాలని, గ్రామపంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు వారికి ఇవ్వాలని, అలా చేయకపోతే గ్రామం అశుభ్రంగా మారి దోమలు వ్యాపించి విష జ్వరాలు,ఇతర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, , గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ మున్సిపాలిటీ వార్డుల వారీగా తుది ఓటరు జాబితా విడుదల

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మున్సిపాలిటీ వార్డుల వారీగా తుది ఓటరు జాబితాను సోమవారం ఫోటోతో కూడిన ఓటర్ల తుది జాబితా పురపాలక సంఘ కార్యాలయం లో ప్రకటించినట్లు మున్సిపల్ కమిషనర్ వైస్ సుదర్శన్ తెలిపారు. మున్సిపల్ కార్యాలంతో పాటు ,రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం , తహసీల్దార్ కార్యాలయం, కలెక్టరేట్ లో జాబితా అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.

ఉర్దూ యూనివర్సిటీ భూమి కబ్జాకు కుట్ర

దేవరకొండ నీలగిరి వార్త

హైదరాబాద్ లోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ భూమిని కబ్జా చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనుక ఉన్న రియల్ ఎస్టేట్ మాఫియా కుట్ర చేస్తుందని బిఆర్ఎస్ దేవరకొండ నగర ఉపాధ్యక్షుడు యండి ఇలియాస్ పటేల్ పేర్కొన్నారు. 1998 లో పార్లమెంట్ చట్టం ద్వారా స్థాపించిన యూనివర్సిటీ ఇది. తెలంగాణలోని హైదరాబాద్‌లో ఉన్న ఒక కేంద్ర విశ్వవిద్యాలయం. దీనికి స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త మరియు స్వతంత్ర భారతదేశపు మొదటి విద్యా మంత్రి అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ పేరు పెట్టారు. ఈ యొక్క యూనివర్సిటీకి దాదాపు 200 ఎకరాలు కేటాయించారని. ఇందులో నుంచి 50 ఎకరాల భూమిని రియల్ ఎస్టేట్ మాఫియా వైపు మళ్లించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని దీన్ని పూర్తిగా అడ్డుకుంటామని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ యూనివర్సిటీలో 28 డిపార్ట్మెంట్స్ కలిగి ఉన్నాయని, అదేవిధంగా 7 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని విశాలంగా ఉండాలని, భవిష్యత్తులో ఇబ్బంది ఉండకూడదని పార్లమెంట్ లో తీర్మానం చేసి రెండు వందల ఎకరాలు కేటాయించాలని, ఇందులో విద్యార్థులకు హాస్టల్స్ సదుపాయం ఉందని, ఇప్పుడు ఆ యూనివర్సిటీ పై ప్రభుత్వ కన్ను పడిందని రియల్ ఎస్టేట్ వైపు ఆ భూమిని మళ్లించి అమ్ముకునేందుకు కుట్ర చేస్తున్నారని దుయ్యబట్టారు. ముస్లింలు కాంగ్రెస్ వైపే ఉన్నారని ముస్లింల ఓట్లు కాంగ్రెస్కు కావాలని ఊదర ఉపన్యాసాలు చేసే ముఖ్యమంత్రి ఉర్దూ యూనివర్సిటీ భూములను లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నారని, దీనిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు. ఉర్దూ యూనివర్సిటీ జోలికి వస్తే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.

లయన్స్ క్లబ్ దేవరకొండ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి ఉత్సవాలు

దేవరకొండ నీలగిరి వార్త

స్వామి వివేకానంద 163 వ జయంతిని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక గ్రంథాలయంలో జయంతి వేడుకలను లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ ఆయన చూపిన మార్గం యువత ముందుకు వెళ్లాలని తెలిపారు స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిదాయకమైన వ్యక్తిని ప్రపంచ దేశాలు సైతం స్వామి వివేకానందుని యొక్క ఆదర్శాలను కొనియాడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ లకుమారపు మల్లయ్య, ట్రెజరర్ కొండూరు ఆంజనేయులు, జెడ్ సి వనం శ్రీనివాసులు,లయన్స్ చీదేళ్ళ వెంకటేశ్వర్లు, గోవిందు కొండయ్య,నీల బుచ్చయ్య, కర్నాటి గోవర్ధన్ ,డాక్టర్ రామవత్ రవి, కాశీనాథ్, శారద, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులు డే కేర్ సెంటర్ సద్వినియోగం చేసుకోవాలివర్చువల్ గా ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

వయోవృద్ధులు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డేకేర్ (వృద్ధుల ఆనంద నిలయం) ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో దివ్యాంగులు వయవృద్ధులు ట్రాంజెండర్స్ సాధికారత శాఖ,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా డే కేర్ సెంటర్ ను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం వయో వృద్దులు, దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి వుందని సిఎం అన్నారు. కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అదికారి నరసింహ రావు మాట్లాడుతూ వృద్ధులు నాలుగు గోడల మధ్యలో ఉండకుండా నలుగురితో కలిసి కాసేపు కాలక్షేపం చేయడం కోసం డెకేర్ సెంటర్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఏర్పాటు చేయడం జ వృద్ధుల కోసం డే కేర్ సెంటర్లో ఆట వస్తువులను న్యూస్ పేపర్లను, స్ఫూర్తి దయకమైన స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్ర పుస్తకాలను అందుబాటులో ఉంచామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలకు సహకారం అందించడం స్వాగతిస్తున్నా మన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్ పర్సన్ ఇరుగు కోటేశ్వరి, తోట శ్యామ్ ప్రసాద్, న్యాయవాదులు శశిధర్,రమాదేవి సీనియర్ సిటిజెన్లు హమీద్ ఖాన్, విద్యాసాగర్, గుండా రమేష్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పాటు పడుతా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని వెంకట్ తండాలో ఎంజీఎంఆర్ ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన 20లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచ్ ,వార్డు సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గ్రామ పంచాయతీలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసినప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి జరుగుతుందన్నారు.గ్రామాల అభివృద్ధికి పాటు పడుతా అని, ప్రతి గ్రామంలో బడి,గుడి అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ఎమ్మెల్యే గారు తెలిపారు.కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యులకు శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అనంతరం విద్యుత్ అధికారులు ఏర్పాటు చేసిన ప్రజా పాలన - ప్రజా బాట కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఇండ్లు లేని నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టింది. ప్రతి నియోజకవర్గంలో కనీసం 3,500 ఇండ్లు నిర్మిస్తున్నాం.పేదల కోసం సన్నబియ్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో ప్రజలపై ఆర్థిక భారం తగ్గిస్తున్నాం.దేవరకొండ ప్రాంత ప్రజలకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.మన ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా, గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200యూనిట్ల వరకు మీ కుటుంబానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. మీరు వాడిన విద్యుత్ బిల్లునుప్రభుత్వం నేరుగా విద్యుత్ సంస్థలకు చెల్లిస్తోంది.విద్యుత్ బిల్లుల కోసం ఖర్చు చేసే డబ్బును పిల్లల చదువు,ఆరోగ్యం మరియు కుటుంబ అవసరాలకు ఉపయోగించుకోవచ్చు.మీ కుటుంబంతో పాటు రాష్ట్రంలోని 52,82,498 కుటుంబాలు జీరో విద్యుత్ బిల్లుల ద్వారా లబ్ధి పొందుతున్నాయి.ఈ పథకం ప్రారంభం నుండి నేటి వరకు ప్రజలు చెల్లించాల్సిన సుమారు రూ.3,593 కోట్లు ప్రభుత్వం పూర్తిగా భరించి లబ్ధిదారుల పక్షాన విద్యుత్ సంస్థలకు నేరుగా చెల్లించింది.ఇది ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా, ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనం. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేనావత్ భీముడు, విద్యుత్ డి ఈ బాల్య నాయక్, ఏడి సైదులు, ఏ ఈ రాజేష్, లైన్మన్ శ్రీను, మాజీ ఎంపీపీ జాని యాదవ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల ఫోరం అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, సర్పంచులు కవిత లచ్చిరాం నాయక్, కుమార్ నాయక్, రమేష్, శ్రీను నాయక్,ఉప సర్పంచ్ బంగారి రాందాస్, పంచాయతీ కార్యదర్శి రాందాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్ విజన్ క్లబ్, వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

- రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద పెద్దసంఖ్యలో పాల్గొన్న మహిళలు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ వి 104ఏ రీజియన్ 6 రీజియన్ చైర్మన్ జూలకంటి నాగరాజు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు మరియు వంటల పోటీలను స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ విజన్ క్లబ్, వాసవికపుల్స్ క్లబ్, వాసవి వనితా క్లబ్ ల సభ్యులు పాల్గొన్నారు. వంద మంది మహిళలు ముగ్గుల పోటీలలో పాల్గొని సంక్రాంతి పండుగ ను ప్రతిబింబించే రంగురంగుల ముగ్గులు వేశారు. కొందరు దేవతా మూర్తులు, మహిళా శక్తిని తెలిపే ముగ్గులు వేశారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి వెట్ గ్రైండర్, రెండవ బహుమతి మిక్సీ, మూడో బహుమతి కుక్కర్ లను శ్రేష్ట హాస్పిటల్ వారు అందజేశారు. వంటల పోటీలో పాల్గొన్న వారికి మొదటి బహుమతి రెండో బహుమతి మూడవ బహుమతిగా చీరలను గండూరి షాపింగ్ మాల్ యజమాని గండూరి పావని కృపాకర్ అందజేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళలకు శివ సాయి మార్కెటింగ్ సోలార్ ఎనర్జీ వారు బహుమతులు అందించారు. అలాగే వాసవి వనిత క్లబ్ నుండి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. బానుపురి సేవా బృందం శ్రీరంగం రాము, సన్ సిటి చపాతి సెంటర్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుధాకర్ విజన్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ మీలా వీరమణి వాసుదేవ్ , ఐఇసి ఆఫీసర్ సింగిరికొండ రవీందర్, తోట శ్యాం ప్రసాద్, ఐపీసీలు మిట్టపల్లి రమేష్, డిస్టిక్ ఇన్చార్జ్(గోసేవ) కలకోట లక్ష్మయ్య, రీజియన్ సెక్రెటరీ కలకోట అనిత, జోన్ చైర్మన్ బుద్ధ భానుతేజ, ఆర్సి చల్లా లక్ష్మయ్య వంగవీటి రమేష్ రీజియన్ ఫస్ట్ లేడీ జూలకంటి సంధ్య, వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులు బుద్ధా శ్రవణ్ కుమార్ గుప్తా, సుధాకర్ విజన్ అధ్యక్షులు వంగవీటి సుజాత , సెక్రటరీ పైడిమర్రి స్వప్న, కోశాధికారి తోట అనురాధ, వనిత క్లబ్ సెక్రటరి బెలిదే శ్రీలక్ష్మి, వాసవి వనిత క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ గుండా ప్రమిల, మిట్టపల్లి శ్రీదేవి, రాచకొండ జ్యోతి, శ్రీరంగం రాము, బజ్జూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జనవరి25 నుండి28 వరకు హైదరాబాద్ లో జరిగే ఐద్వా ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయండి

- మహాసభల వాల్ పోస్టర్,ను ఆవిష్కరిస్తున్నఐద్వారాష్ట్రకమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి.

మునగాల ప్రతినిధి నీలగిరివార్త:

జనవరి 12

మునగాల: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)14వ జాతీయ మహాసభలు 2026 జనవరి 25 నుండి28 వరకు హైదరాబాద్ లో జరుగుతున్నాయని, ఈమహాసభలను విజయవంతం చేయాలని ఐద్వా రాష్ట్రకమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం సూర్యాపేట జిల్లా మునగాల మండలం నర్సింహులగూడెం గ్రామంలో ఈనెల 25 నుండి 28 వరకు హైదరాబాదులోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో జరిగే అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఐద్వా ఆల్ ఇండియావ ఎహాస భలుజరుగుతున్నాయని, 2026 జనవరి 25న హైదరాబాద్ మహానగరంలో లక్షలాదిమందితో బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభ విజయవంతానికి మహిళలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. నాలుగు రోజుల పాటు హైదరాబాదులో జరిగే ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చించి, భవిష్యత్ కర్తవ్యాలను రూపొందిస్తామన్నారు. జాతీయ సంఘమైన ఐద్వా మహిళల హక్కులు, విద్య, బాల్య వివాహాల నిషేధం, ఆస్తి హక్కు చట్టం, వరకట్న వేధింపుల నిరోధానికి ఐపిసి 498 ఏ సెక్షన్, కేంద్ర,రాష్ట్ర మహిళా కమిషన్, గృహింస నిరోధక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం, స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్ అమలు వంటి అనేక సమస్యలపై దేశవ్యాప్తంగా ఐద్వా అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. రాష్ట్రంలో చీప్ లిక్కర్ ప్రవేశపెట్టడానికి వ్యతిరేకిస్తూ పోరాడి దానిని నిలవరించడంతోపాటు, లక్షల సంఖ్యలో ఉన్న ఇంటి పని వారిని సంఘటిత పరిచి స్నేహ ఇంటివారుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిందన్నారు. కనీస వేతన చట్టం, పని హక్కు, ఆహార భద్రత, మద్యం, ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రతిష్ట తదితర అంశాలపై వేలాదిమంది మహిళలను పోరాడి అనేక హక్కులు సాధించిందన్నారు. మహిళలపై రోజు రోజుకు పెరుగుతున్న హింస, అభద్రత, నిరుద్యోగం, తగ్గుతున్న శ్రీ పురుష నిష్పత్తి, విద్య, వైద్యం, నిత్యవసర ధరలు వంటి సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 12 సంవత్సరాల కాలంలో మహిళలు, మైనార్టీలు, దళితులు, అట్టడుగు వర్గాలకు భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అధికారం లోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా మహిళలపై, యువతులపై వేధింపులు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయి అన్నారు. ఢిల్లీలో నిర్భయ ఘటన, జమ్మూ కాశ్మీర్ లో కతువా ఘటన, మణిపూర్లో రావణ కాస్తంలో జరుగుతున్న హింస బిజెపి పరిపాలనకు నిదర్శనంగా ఉందన్నారు.2026, జనవరి 25 నుండి 28 వరకు జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)14వ జాతీయ మహాసభలు ఆర్టీసీ కళ్యాణ మండపంలో జరుగుతాయన్నారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేయబడిన 1000 మంది మహిళా ఉద్యమప్రతినిధులు ఈ మహాసభలకు హాజరవుతున్నారని చెప్పారు. ఈ మహాసభల కు ముఖ్యఅతిథిగా ఐద్వా జాతీయ నాయకురాలు బృందాకరత్, అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆల్ ఇండియా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి శ్రీమతి టీచర్, మరియం దావలె, ఐద్వా జాతీయ నాయకురాలు ఎస్ పుణ్యవతి, సుధా సుందర రామన్ తో పాటు అనేక మంది కాకలు తీరిన మహిళ ఉద్యమ నాయకురాలుహాజరవుతున్నారని అన్నారు. చారిత్రాత్మకమైన తెలంగాణ రాష్ట్రంలో ని హైదరాబాదులో జరుగుతున్న ఐద్వా జాతీయ మహాసభల సందర్భంగా మహాసభల విజయవంతం కోసం రాష్ట్రవ్యాప్తంగా సెమినార్ లు, సదస్సులు, చర్చ గోస్టులు, ఫోటో ఎగ్జిబిషన్, కళాజాతాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మహాసభల విజయవంతానికి ప్రజలంతా హార్దికంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిద్దాం, మనువాదాన్ని తిప్పి కొడదాం, మహిళల హక్కుల కోసం ముందుకు సాగుతాం అనే నినాదంతో మహాసభలు జరుగుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా గ్రామ కమిటీ సభ్యురాలు శ్రావణి, యమున, ప్రకృత, కళమ్మ, ఎల్లమ్మ, ఈదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జీరో విద్యుత్తు బిల్లుల వినియోగదారులకు శుభాకాంక్షలు తెలియజేసిన ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి

- శుభాకాంక్షలు తో కూడిన కరపత్రాలను పంపిణీ చేసిన విద్యుత్తు అధికారులు

- ఇంటి గృహ యజమాని పేరుతో సందేశం

- రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న జీరో గృహ విద్యుత్తు వినియోగదారులు

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు తెలంగాణ రాష్ట్రం రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ వినుతంగా ఒక సందేశాన్ని రాష్ట్ర గృహ జ్యోతి పథకం కింద నెలకు 2 యూనిట్ల వరకు విద్యుత్తును ఉపయోగించుకుంటున్న కుటుంబాలకు పంపించిన సందేశాన్ని దేవరకొండ డివిజనల్ విద్యుత్తు అధికారులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా అందులో ఉన్న సారాంశాన్ని వివరిస్తూ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో గృహ జ్యోతి పథకం కింద నెలకు 2 యూనిట్ల వరకు మీ కుటుంబానికి ఉచిత విద్యుత్ అందించామని మీరు వాడిన విద్యుత్తు బిల్లులు ప్రభుత్వం నేరుగా సంస్థలకు చెల్లిస్తుందని ఇప్పుడు విద్యుత్ బిల్లుల కోసం ఖర్చు చేసే డబ్బును పిల్లల చదువు ఆరోగ్యం మరియు కుటుంబ అవసరాలకు ఉపయోగించుకోవచ్చని తెలియజేశారు మీ కుటుంబంతో పాటు రాష్ట్రంలో 52 ,82,498 కుటుంబాలకు జీరో విద్యుత్ బిల్లుల ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలపడం జరిగింది. ఈ పథకం ప్రారంభం నుండి నేటి వరకు ప్రజలు చెల్లించాల్సిన సుమారు 3,593 కోట్లు ప్రభుత్వం పూర్తిగా భరించి లబ్ధిదారుల పక్షాన విద్యుత్ సంస్థలకు నేరుగా చెల్లిస్తుంది. ఇది ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనం అన్నారు భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రభుత్వం తెలుపుతుందని తెలిపారు .అందులో భాగంగా సోమవారం దేవరకొండ పట్టణంలో ఇంటింటికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి పంపించిన సందేశాన్ని అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో డి ఈ బాల్య నాయక్, ఏడి సైదులు ,ఏఈ రాజేష్ ,లైన్మెన్ వినోద్ లు పాల్గొన్నారు.

ఉద్యమాలను నడిపించేది కలాలే

- కమ్యూనిస్టులు లేరనే వారికి భయమెందుకు...?
- నూరేళ్ల అరుణ కేతనం ఆవిష్కరణ సభలో సుద్దాల అశోక్ తేజ

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి

జనవరి 12:

పీడన నిర్బంధాల నుంచి ప్రజా ఉద్యమాలు పుట్టుకొస్తాయని ఆ ఉద్యమాలను నడిపించేది కవుల కలాలేనని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ తెలిపారు. ప్రజలే ఇతివృత్తంగా నిర్బంధాలకు వ్యతిరేకంగా ప్రజలను ఆలోచింపజేసేదే సరైన కవిత్వమని ఆయన ఉద్బోధించారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా అభ్యుదయ రచయితల సంఘం, సిపిఐ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో డిపిఆర్ సి భవన్ లో కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 60 మంది కవులు రచించిన కవితా సంకలనం నూరేళ్ల అరుణ కేతనాన్ని సుద్దాల అశోక్ తేజ ఆవిష్కరించారు. ఇదే సభలో అభ్యుదయ రచయితల సంఘం (అరసం) బాధ్యులు కోంపెల్లి రామయ్య రచించిన నా గమనం కవితా సంపుటిని సైతం సుద్దాల అశోక్ తేజ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరసం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కెవిఎల్ అధ్యక్షతన జరిగిన సభలో సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ కమ్యూనిస్టుల త్యాగాలు వెలకట్టలేనివని ఆ త్యాగాలను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. కమ్యూనిస్టులంటే సమాజ మార్పును కోరుకునే వారని పీడిత తాడిత ప్రజల పక్షాన, కార్మికుల పక్షాన నిలబడి హక్కుల కోసం పోరాడేవారని ఓట్లు, నోట్ల కోసం కమ్యూనిస్టు పార్టీ పుట్టలేదన్నారు. శ్రీశ్రీ చెప్పినట్లుగా దొంగ ఓట్లు దొంగ నోట్లు ఇచ్చు రాజ్యము రాజ్యమా అని మారిన పరిస్థితుల్లో ఓట్లు, సీట్లతో కమ్యూనిస్టుల బలాన్ని అంచనా వేయలేమన్నారు. వందేళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో అనేక పోరాటాలను చేశారని ఆ పోరాటాల వెనక త్యాగాలు ఉన్నాయని ఆ త్యాగాలకు కూడా వందేళ్లు నిండాయని మరో వెయ్యేళ్లయినా కమ్యూనిస్టుల రాజీలేని పోరాటం కొనసాగుతూనే ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. త్యాగధనులు అరుదు కావచ్చు కానీ కరువు కాలేదని కమ్యూనిస్టుల రూపంలో త్యాగధనులు ఇంకా సజీవంగా ఉన్నారని ఆయన తెలిపారు. కమ్యూనిస్టులకు బలమే లేదంటున్న వారు కమ్యూనిస్టులను చూసి ఎందుకు భయపడుతున్నారని, మోడీ, అమితాలు ఎందుకు టార్గెట్లు విధించి మరణ శాసనం రాస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ సమాజం కోసం ఏదైనా చేస్తే అది కమ్యూనిస్టులేనని ఆయన తేల్చి చెప్పారు. హృదయాన్ని తాకే సాహిత్యం కావాలని ఆ సాహిత్యం ఆలోచిం పజేయాలన్నారు. భావోద్వేగం పొంది ఇతరులకు భావోద్వేగానికి గురి చేయడం సాహిత్యంతోనే సాధ్యమన్నారు. కవిత్వం సందర్భాను సారంగా ఉండాలని ఆయన తెలిపారు. ప్రజల కోసం రాసిన కవిత్వం చిరస్మరణీయమని వారు ప్రజల హృదయాల్లో నిలిచిపోతారన్నారు. మారిన పరిస్థితులకనుగుణంగా నూతన పద్ధతుల్లో ప్రజలను చైతన్యపరిచేవిధంగా సాహిత్యం రావాలన్నారు. ప్రజా చైతన్యానికి ప్రధాన ఆయుధం పాటేనని ఆ పాటను పోరాటాన్ని సంయుక్తంగా నడిపిన వారు కమ్యూనిస్టులని అశోక్ తేజ తెలిపారు.

పాటకు పదునెక్కువ : కూనంనేని

ఉపన్యాసాల కంటే పాటకు పదునెక్కువ అని వంద ఉపన్యాసాల కంటే ఓ పాట ప్రజలను ఎక్కువగా ఆలోచింపజేస్తుందని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ప్రజా ఉద్యమాలను ముందుండి నడిపించేది కళా రూపాలేనన్నారు. సభలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు భావాలను ప్రజల్లోకి తీసుకుపోయేది పాటేనని సాహిత్యం ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా ఉండాలన్నారు. అనేక మంది అభ్యుదయ కవులు తమ రచనలతో కమ్యూనిజానికి ఒక రూపును, ఊపును ఇచ్చారని కూనంనేని తెలిపారు. అభ్యుదయ భావాలను అణిచే శక్తి ఎవరికి లేదని స్పష్టం చేశారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమం అనేక ఒడుదొడుకులను ఎదుర్కొన్నదని అనేక విజయాలను సాధించిందని ఆయన తెలిపారు. శతాబ్ది ఉత్సవాల ముగింపు ఖమ్మంలో జరుగుతున్న సందర్భంగా కవులు, కళాకారులు, అభ్యుదయవాదులు ఇస్తున్న సహకారం మరువలేనిదన్నారు. నూరేళ్ల అరుణ కేతనం కవితా సంపుటికి కవితలు రాసిన కవులను మెమెంటోలతో సత్కరించారు. ఈ సభలో ఆవిష్కరణ కమిటీ కన్వీనర్ లెనిన్ శ్రీనివాస్ స్వాగతం పలుకగా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అరసం బాధ్యులు పల్లెర్ల వీరస్వామి, రాపోలు సుదర్శన్, నిధి, కవులు సాధనాల వెంకటస్వామినాయుడు, రౌతు రవి, మువ్వా శ్రీనివాసరావు,సునంద, కొంపెల్లి రామయ్య, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, సిపిఐ సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, నాయకులు శింగు నర్సింహారావు, సిహెచ్ సీతామహలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న నిర్బంధం - మారిన దోపిడీ తీరు

- పురోగమనంలో కమ్యూ నిస్టులు
- చారిత్రిక మలుపుగా ఖమ్మం సభ - మీడియా సమావేశంలో కూనంనేని

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి

జనవరి 12:

బిజెపి పాలనలో నిర్బంధం పెరుగుతుందని బూటకపు ఎన్ కౌంటర్ల పేరుతో ఒక పక్క హతమారుస్తూ మరో పక్క ప్రశ్నించే వారిని అర్బన్ నక్సల్స్ పేరుతో నిర్బంధాలకు గురి చేస్తున్నారని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కడం ద్వారా అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలని బిజెపి భావిస్తుందని కూనంనేని తెలిపారు. ఖమ్మంలో జనవరి 18న జరగబోయే సభ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఓ మైలురాయిగా నిలవనుందని ప్రజా ఉద్యమాలకు కీలక మలుపు కానుందని ఆయన తెలిపారు. సోమవారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో జరిగిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ వందేళ్ల పోరాట చరిత్ర ఏ పార్టీకి లేదన్నారు. స్వాతంత్ర్య పోరాటంలోనూ ఆ తర్వాత తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు కీలక భూమిక పోషించారని ఆయన తెలిపారు. సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది అమరులయ్యారన్నారు. దేశంలో రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థి, యువజనులు, ఉద్యోగులు, ఇప్పటి సాఫ్ట్వేర్లు సహా ఎవరికి అన్యాయం జరిగినా వారి పక్షాన ఆలోచించేది. ఆందోళన చేపట్టేది కమ్యూనిస్టులేనన్నారు. దోపిడీ, పీడన వివక్షలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాడుతున్నారన్నారు. ఇప్పుడు దోపిడీ తీరు మారిందని ఒకప్పుడు బ్లాక్ కాలర్ నేరాలు ఉంటే ఇప్పుడు వైట్ కాలర్ నేరాలు పెరిగిపోయాయని మనిషిని మనిషిగా నిలబెట్టి సర్వం దోచుకోవడం జరుగుతుందన్నారు. నవీన దోపిడీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందని కూనంనేని స్పష్టం చేశారు. కమ్యూనిస్టులకు నిర్బంధాలు కొత్త కాదని ఆవిర్భావం నుంచి నిర్బంధాలను ఎదుర్కొంటుందని ఆయన తెలిపారు. నిర్బంధాలు పెరిగిపోతున్నాయని పాలకులు ఎవరైనా ఒకే వైఖరిని అవలంభిస్తున్నారని హక్కులను హరిస్తూ స్వేచ్ఛను దూరం చేస్తున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టులు పురోగమిస్తున్నారని పెట్టుబడిదారి దేశం అమెరికా నడిబొడ్డున యువత సోషలిజాన్ని కాంక్షిస్తూ ప్రదర్శనలు నిర్వహిస్తుందంటే ప్రపంచ ప్రజల్లో వస్తున్న మార్పును గమనించవచ్చునని ఆయన తెలిపారు. అనేక దేశాలలో కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తున్నారని ఇది పురోగమనానికి సూచిక అన్నారు. భారతదేశంలో సైతం కమ్యూనిస్టుల ఐక్యత పురోగమించవచ్చునని సిపిఐ భావిస్తుందని ప్రజలు సైతం కమ్యూనిస్టు పార్టీలు ఏకం కావాలని కోరుకుంటున్నారన్నారు. సీట్లు, ఓట్లలో వెనకబడిన కమ్యూనిస్టులు ఎప్పుడు సంస్థాగతంగా బలహీనపడలేదని కూనంనేని తెలిపారు. ఇప్పటికీ బలమైన ఉద్యమ నిర్మాణాలు చేయగలిగిన సత్తా దమ్ము కమ్యూనిస్టులకు మాత్రమే ఉందన్నారు. పెరుగుతున్న ఆర్థిక అసమానతలు ఆర్థిక అంతరాల నేపథ్యంలో కమ్యూనిస్టుల అవసరం మరింత పెరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో వందేళ్ల పోరాట చరితను నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు ప్రజలను సంసిద్ధులను చేసేందుకు జనవరి 18న ఖమ్మంలో చారిత్రిక సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు సౌహార్ధ సందేశాలు ఇచ్చేందుకు దేశ విదేశాల నుంచి ప్రతినిధులు వస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కూడా హాజరుకానున్నారని ఆయన తెలిపారు. 20న భారతదేశం వామపక్షాలు ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సెమినార్లో ప్రధాన వామపక్షాల నేతలు డి. రాజా, ఎంఏ బేబీ, దీపాంకర్ భట్టాచార్య, మనోజ్ భట్టాచార్య, జి. దేవరాజన్ తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. సిపిఐ జాతీయ కార్యవర్గ కౌన్సిల్ సమావేశాలు మూడు రోజులు ఖమ్మంలో జరగనున్నాయని తెలిపారు. మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

యువతరానికి స్వామి వివేకానంద స్ఫూర్తి!

- ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నేటి యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద అని, వారి అడుగు జాడల్లో నేటి యువతరం పయనించాలని బీజేపీ, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పిలుపునిచ్చారు. సోమవారం స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని వరంగల్ 24వ డివిజన్ పాపయ్యపేట చమన్ జంక్షన్ లోని భారీ స్వామి వివేకానంద కాంస్య విగ్రహం వద్ద వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద, సేవా సంస్థల ప్రతినిధులు, స్వామి వివేకానంద సేవా సమితి సభ్యులు, స్థానిక నాయకులు, యువకులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై వివేకానంద కాంస్య విగ్రహంతో పాటు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, రత్నం సతీష్ సా, క్రాంతి, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, మోడెం ప్రవీణ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గోపాల నవీన్ రాజ్, నాయకులు ఆకుతోట శిరీష్, మబ్బు ప్రవీణ్, మీసాల ప్రకాష్, సంపత్, రజనీకాంత్ లతో పాటు డాక్టర్ బందెల మోహన్ రావు, కటంగూరి సత్యనారాయణ రెడ్డి తదితరులు భారీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులల్పించారు. మధ్యాహ్నం విగ్రహ దాత స్వర్గీయ రాయబారపు వెంకటేశ్వర్లు స్మారకార్థం వారి కుమారులు రాయబారపు వినోద్, దయానంద్ ల ఆధ్వర్యంలో రెండు వేల మందికి మహాన్నదానం చేశారు. ఈ మహాన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్ రాజ్ ప్రారంభించారు. చివరగా వివేకానందుడి పాటలకు చిన్నారులు చేసిన నృత్య రూపకం విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవాసమితి సభ్యులు శ్రీరాం శివాజీ, జట్లింగ్ ఎల్లోసా, దివ్వెల పూర్ణచందర్, మాడిశెట్టి రమేష్, శ్రీనివాస్ రెడ్డి, టి.జయసేన తదితరులు పాల్గొన్నారు.

BRS పార్టీ మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య ను పరామర్శించిన బీజేపీ నాయకులు నున్నా రవికుమార్

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఉన్నం బ్రాహ్మయ్య మాతృమూర్తి ఉన్నం అచ్చమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారని తెలిసి ముజ్జు గూడెం లోని వారి నివాసనికి వెళ్లి పరామర్శించిన భారతీయ జనతా పార్టీ పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ , పార్టీ అభ్యర్థి నున్నా రవికుమార్ ఉన్నం బ్రహ్మయ్య ని పరామర్శించి అచ్చమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. వారితో పాటు భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి మల్లబోయిన గోవిందరావు, మైనార్టీ మోర్చా నాయకులు మొహియుద్దీన్, యువర్ మోర్చా నాయకులు సురేష్ తదితరులు ఉన్నారు...

నేటి యువతకు స్వామి వివేకానంద ఆదర్శం

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంనేటి యువతకు స్వామి వివేకానంద జీవితం ఆదర్శమని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండలం లోని చెరువుమాదారం లో సోమవారం స్వామి వివేకానంద జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఆయన దేశభక్తి, సేవా గుణం ను ప్రతీ ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. ఆయన బోధనలు నేటి యువత లో అనేక మార్పులు వచ్చాయని. అన్నారు. యువత దేశ వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. యువత సమాజంలో గుర్తింపు పొందేందుకు నుంచి మార్గటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, ప్రచార కార్యదర్శి సూలేపల్లి జ్ఞానరత్నం. మండల నాయకులు గెల్లా చక్రపాణి, సయ్యద్ మోహినుద్దీన్, కొండా - హర్షవర్ధన్, గెల్లా నాగసాయి, జిల్లా సురేష్, కొదమగుండ్ల స్వామిదాను. కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇళ్లలో వెలుగులు అందించేందుకు గృహాజ్యోతి పథకం

- మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసట సీతారాములు

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో పేదల ఇళ్లలో వెలుగులు నింపేందుకు తెలంగాణ ప్రభుత్వం గృహా జ్యోతి పదశం ను ప్రవేశపెట్టినట్లు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు.. మండలం లోని కొత్తకొత్తూరు లో వల్లాల కవిత అనే లబ్దిదారులకు ఉచిత విద్యుత్ మంజూరు పత్రం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాడు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదలకు ఉచిత విద్యుత్ ను అందిస్తున్నట్లు తెలిపారు. రైతు సంక్షేము పట్ట ప్రభుత్వం కు ఉన్న దృతమైన నిబద్ధత కు సృష్టమైన నిదర్శమని అన్నారు. వ్యవసాయ రశీగం ను మరింత బలోపేతం చేసేందుకు అనేక-చక్యలు తీసుకున్నట్లు తెలిపారు.. ప్రతీ ఇంటా వెలుగులు నింపాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఉచిత విద్యుత్ ను అందిస్తున్నట్లు తెలిపారు.మంత్రి శ్రీనివాసరెడ్డి చోరవ తో ప్రాలేరు లో అభివృద్ధి తో పాటు పలు సంక్షేమ పథకాలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూరోత్ కళావతి. ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, విద్యుత్ ఏఈ రవి, పంచాయతీ కార్యదర్శి రవి, పైనంపల్లి సొసైటీ మాజీ చైర్మన్ నల్లాని మల్లిబార్జుర్రావు, సిబ్బంది రమేష్, సతీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సంతూర్ వారి సౌజన్యంతో ఉదయ సాయి ఏజెన్సీ ఆధ్వర్యంలో సత్యసాయి సేవా సమితి సహకారంతో రంగులు పోటీలు

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో సంతూర్ వారి సౌజన్యంతో ఉదయ సాయి ఏజెన్సీ ఆధ్వర్యంలో సత్యసాయి సేవా సమితి సహకారంతో రాయి గూడెం గ్రామంలో రంగోలి పోటీలు నిర్వహించడం జరిగినది ఈ ముగ్గులపోటీలకు 80 మంది మహిళలు పాల్గొన్నారు మొదటి బహుమతి మరియు ద్వితీయ బహుమతి మరియు తృతీయ బహుమతులు మరియు కన్సోలేషన్ బహుమతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సంతూర్ వారి తరఫున బహుమతులు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో సంతూర్ సోప్స్ డిస్ట్రిబ్యూటర్ మాటూరి సుబ్రహ్మణ్యం మరియు సత్యసాయి సేవా సమితి సభ్యులు మరియు రాయి గూడెం సర్పంచ్ బోయిన వేణు గారు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

బౌద్ధ క్షేత్రం అభివృద్ధి పనుల్లో బాగంగా పురావస్తు శాఖ అధికారుల

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల బౌద్ధ క్షేత్రాన్ని పురావస్తు శాఖ అధికారులు పరిశీలించారు.గత కొంతకాలంగా బౌద్ధ క్షేత్రం అభివృద్ధి పనుల్లో బాగంగా పురావస్తు శాఖ అధికారులు త్రవ్వకాలు జరుపుతున్నారు.త్రవ్వకాల్లో మట్టికుండ తో పాటు నాగార్జున కొండ గుర్తు ఉన్న శంఖం ఒకటి లభించింది.వాటిని పురావస్తు శాఖ అధికారులు పరిశీలన నిమిత్తం తీసుకెళ్లారు.బౌద్ధ క్షేత్రం అభివృద్ధి కోసం తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం తో అధికారులు పనులు చేపట్టారు..

ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలో పాల్గొన్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కేంద్రంలో వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో గట్టిగుండ్ల విజయ్,రాయపూడి రోహిత్ గుండు మహేష్,గోలుసు పవన్,కైలాసపు గోపి,సోందు,పోటు రాంబాబు,కైలాసపు గోపి,కడియాల నరేష్,శివ గణేష్,రంగు సాయి క్రిష్ణ,బంటి,కైలాసపు వెంకటేష్, పొలంపల్లి గోపి,పెరిమల్ల నిశాంత్,వాసు,గ్రీష్మంత్,కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయి నగర్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ రంగశాయిపేటలోని శ్రీ సాయి నగర్ లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు బొల్లోజు కృష్ణమూర్తి, బోళ్ళ అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాలనీ వ్యవస్థాపక సభ్యులు పొడిశెట్టి శ్రీనివాస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతను దేశానికి ఉపయోగపడే విధంగా వారి యొక్క ప్రవచనాలు, సూక్తులు రూపొందించారని అన్నారు. ఆధునిక సమాజంలో యువత పెడదారిన పడకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. యువత అభివృద్ధి దేశ అభివృద్ధి అని యువత అన్ని రంగాలలో రాణించడానికి ప్రతి ఒక్కరూ చేయూత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎదలాపురం నరసింహా చారి, నక్క కొమురెల్లి, నారద చందర్, తాళ్ల చంద్రయ్య, ఆర్సి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగరానికి చెందిన డీఎస్పీ ప్రవీణ్ ను

- సన్మానించిన మంత్రి సీతక్క.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన డి.పి. ప్రవీణ్, గ్రూప్× పరీక్షల్లో డీఎస్పీగా ఎంపికై ప్రస్తుతం శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ప్రజాభవన్‌లో రాష్ట్ర మంత్రి సీతక్కను ప్రత్యేకంగా కలిశారు. డీఎస్పీగా ఎంపికైన ప్రవీణ్‌ను మంత్రి సీతక్క శాలువాతో సత్కరించి అభినందించారు.అనేక అవరోధాలు, కష్టాలను అధిగమించి కఠినమైన పోటీ పరీక్షలో విజయం సాధించిన ప్రవీణ్‌ను ఆదర్శంగా తీసుకొని యువత విద్యలో, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ, తాను ఏటూరునాగారం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే సమయంలో సీతక్క తరచుగా తమ పాఠశాలను సందర్శించే వారని, ఆ సందర్భాల్లో ఆమె చెప్పిన మాటలు తనకు ఎంతో ప్రేరణనిచ్చాయని పేర్కొన్నారు. ఆ ప్రోత్సాహమే తనను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించిందని ఆయన అన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపులో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలి

- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ దేశాయిపేట లో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపులో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. సోమవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ను హనుమకొండ రాంనగర్ లోని వారి నివాసంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా దయాసాగర్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గం దేశాయిపేట లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను జర్నలిస్టులకు కేటాయిస్తున్నట్లు మంత్రి కొండా సురేఖ దంపతులు ప్రకటించడాన్ని టీడబ్ల్యూజేఎఫ్ స్వాగతిస్తుందని తెలిపారు. కానీ ఈ కేటాయిం పులో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కువ మంది జర్నలిస్టులు బీపీఎల్ పరిధిలో ఉన్నవారేననిచెప్పారు. వీరు కొన్నేళ్ళుగా జర్నలిజం వృత్తిపై ఆధారపడి జీవనంసాగిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వ్యవహరిస్తూ వృత్తి ధర్మాన్ని నెరవేర్చుతున్నారని పేర్కొన్నారు. గత 10 ఏండ్లుగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు గతబి.ఆర్.యస్. ప్రభుత్వం అర్హులైన చాలా మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను ఇవ్వలేదన్నారు. ఈ క్రమంలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం వచ్చినప్పటినుంచి కొత్త అక్రిడేషన్ కార్డులను జారీ చేయలేదని, ఈ కారణాల వల్ల వృత్తిలో

రానిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అక్రిడేషన్ కార్డులకు నోచుకోలేదని తెలిపారు. కావున ఈ అంశాన్ని పరిశీలించి లబ్దిదారుల ఎంపికలో సముచితమైననిర్ణయం తీసుకొని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావుకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో టీ డబ్ల్యు జే ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్, కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు అనంతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఈర్ల సురేందర్, జిల్లా నాయకుడుగుర్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ ఎత్తివేసేందుకే యూరియా కృత్రిమ కొరత

- రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా నూతన విత్తన చట్టాన్ని మార్చాలి

- ఈనెల 20న జిల్లా వ్యవసాయ ఆఫీసుల వద్ద ఆందోళనలు.

- ఏఐకెఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రైతాంగం ఆరుగాలం కష్టించి ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని వ్యవసాయం చేసి పంటలను పండించడానికి అనేక అవస్థలు పడుతున్న మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అది విస్మరించి కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నాయని అందులో భాగంగానే యూరియా కృత్రిమ కొరతను సృష్టించి పంటల దిగుబడి తగ్గేందుకు కారకులు అవుతున్నారని అఖిల భారత రైతు సమాఖ్య (ఏ ఐ కె ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు.సోమవారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య అధ్యక్షతన వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో వస్కుల మట్టయ్య, పెద్దారపు రమేష్ లు మాట్లాడుతూ కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చి దేశీయ వ్యవసాయాన్ని రైతులను దివాలా తీయించేందుకు శతవిధాల ప్రయత్నిస్తుందని ఈ క్రమంలో నూతన విత్తన చట్టం పేరుతో రైతులకు వ్యతిరేకంగా విత్తన ఉత్పత్తిదారులకు పెట్టుబడుదారులకు అనుకూలంగా విధానాలను రూపొందించిందని తద్వారా సన్నా చిన్నకారు రైతులను వ్యవసాయానికి దూరం చేసి కార్పొరేట్ వ్యవసాయాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే రైతాంగానికి నిత్యవసరమైన యూరియాను సరిపడా అందించకుండా ఆన్లైన్ యాప్ ల పేరుతో రైతులకు యూరియా అందకుండా చేసి సబ్సిడీని ఎత్తివేసే కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. రైతుల వ్యవసాయానికి అండగా నిలిచే వ్యవసాయ విస్తరణ అధికారులను, మండల వ్యవసాయ అధికారుల ఖాళీలను

భర్తీ చేయకుండా రైతులకు సరైన వ్యవసాయ సూచనలు ఇవ్వకుండా చేస్తున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో భూసార పరీక్షలు సైతం చేయలేకపోతున్నారని అన్నారు. గత ఎన్నికల్లో రైతాంగానికి ఇచ్చిన అనేక హామీలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని ఇలాంటి పరిస్థితుల్లో రైతాంగం ప్రస్తుతం ఎదుర్కొంటున్న యూరియా కొరత తీర్చాలని ఆన్లైన్ యాప్ విధానాన్ని రద్దు చేయాలని రైతుల ప్రయోజనాలు కాపాడే విధంగా నూతన విద్యుత్ చట్టాన్ని రూపొందించాలని ఖాళీగా ఉన్న వ్యవసాయ అధికారుల పోస్టులను నింపాలని సన్నధాన్యం అమ్మిన రైతులకు తక్షణమే బోనస్ డబ్బులను జమ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యవసాయ అధికారుల (జేడీఏ) ఆఫీసుల వద్ద ఆందోళనలు ధర్నాలు చేపట్టి వినతి పత్రాలు ఇవ్వాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర నాయకులు వి తుకారాం నాయక్ కుసుంబా బాబు రావు వక్కల కిషన్ ఎండి ఇస్మాయిల్ సింగతి మల్లికార్జున్ మాదాసు ఆదిరెడ్డి ఇట్టమల్ల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు సమన్వయంతో నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ సత్య శారద.- ఫిబ్రవరి 2 నుండి ప్రయోగ పరీక్షలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఫిబ్రవరి 2 వ తేదీ నుండి నిర్వహించబోయే ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు, ఫిబ్రవరి 25 నుండి జరిగే ఇంటర్ వార్షిక పరీక్షలను అన్ని విభాగాల వారీగా, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశించారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సోమవారం కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ త్వరలో నిర్వహించబోయే థియరీ పరీక్షల వివరాలు తెలిపారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు ఉదయం, సాయంత్రం రెండు పూటలా నిర్వహించబడుతాయని, ఈ సం. 28 ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల్లో, 26 థియరీ పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించబడుతాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సం. జనరల్ 5386, ఒకేషనల్ 839 మొత్తం 6225 విద్యార్థులు, ద్వితీయ సం. జనరల్ 4977, ఒకేషనల్ 855 మంది మొత్తం 5832 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు గాను జిల్లా పరీక్షల కమిటీ, ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్, 26 మంది ఛీఫ్ సూపరింటెండెంట్లు, 26 మంది డిపార్ట్మెంటల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. వార్షిక పరీక్షలకు గాను అన్ని పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతి సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాహనాల రాకపోకలకు, ప్రశ్నాపత్రాలు, సమాధాన పత్రాల స్టోరేజ్, కార్యాలయ విధులు తదితర అంశాలు పటిష్టంగా జరగాలన్నారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెం. 9240205555 నెంబరును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ శ్రీధర్ సుమన్, విద్య-వైద్యం, పోలీస్, రెవెన్యూ, పోస్టల్, ఆర్టీసీ తో పాటు డీఈసీ సభ్యులు మాధవరావు, విజయ నిర్మల, కార్యాలయ సిబ్బంది రాజశేఖర్, రఫీ, సందీప్, కొలంబో తదితరులు పాల్గొన్నారు.

బీట్ బజార్ రైల్వే గేట్ పై కాలినడక బ్రిడ్జిని నిర్మించాలని

- మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం అందించిన కార్పొరేటర్ మరుపల్ల రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ రైల్వే గేట్ పై నిర్మించిన ఆకారపుబ్రిడ్జిపై కాలినడకన వెళ్ళు వారికి మెట్ల దారిని ఏర్పాటు చేయాలని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ మురళీధర్ రావు కి వినతి పత్రం ఇచ్చినారు రైల్వే గేట్ పై నిర్మించిన వై ఆకారపు బ్రిడ్జి వాహనదారులకు ఎంతో ఉపయోగపడుతుందని రైల్వే గేటు ఇరువైపులా ఉన్న ప్రజలు ఖాళీ నడకన నడిచేవారు కనీసం రెండు కిలోమీటర్లు తిరిగి వెళ్ళవలసి వస్తుందని దీనివలన గుమస్తాలు హమాలీలు విద్యార్థులు కార్మికులు వయసు మళ్ళిన వృద్ధులుచాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వీరికి సునాయసంగా వెళ్లడానికివై ఆకారపు బ్రిడ్జిపై రైల్వే ట్రాక్ కు ఇరువైపులా మెట్ల దారిని నిర్మించినచో ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని మంత్రి సురేఖ కి కార్పొరేటర్ మరుపల్ల రవి తెలియపరిచినారు వినతి పత్రంపై మంత్రి కొండ సురేఖ స్పందిస్తూ వాస్తవికంగా కాలినడకన వెళ్లే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున బ్రిడ్జిపై రైల్వే గేట్ కి ఇరువైపులా మెట్ల దారి నిర్మించుటకు రైల్వే అధికారుల దృష్టికి తీసుకువస్తానని ఆమె తెలిపారు.

హిందూ వాహిని ఆవిర్భావ వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హిందూ వాహిని వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో స్థానిక కరీంబాద్ లోని హిందూ వాహిని ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి హిందు వాహిని వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రగోల్ల చత్రపతి శివాజీ ఆధ్వర్యంలో ఈ యొక్క వేడుకలు జరిగాయి హిందు వాహిని జెండా ఆవిష్కరించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో ప్రముఖులు, స్థానిక కార్పొరేటర్ రవి ఇతర హిందూ వాహిని ప్రవీణ్ జాదవ్ సాగర్ హిందూ సంఘ కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో హిందువుగా జీవించడం హిందువుగానే మరణించడం హిందూ సంస్కృతి సాంప్రదాయం పాటించడం కంటే గొప్ప విషయం మరొకటి లేదని హిందుత్వం అనేది ఒక మతం కాదని అదొక జీవన విధానం అని హిందూ ఆచారాలను పాటించిన వాడు తన జీవితంలో విజయాలను సాధిస్తాడని తెలియజేశారు అదేవిధంగా హిందువుల జోలికి హిందూ ఆలయాల జోలికి గాని ఎవరైనా వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వివిధ క్షేత్రాల ప్రముఖులు స్థానిక నాయకులు కుసుమ సతీష్ మాచర్ల దీన్ దయాల్ బైరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు హిందూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటగిరిలో మండల కేంద్రంలోని వివేకానంద హై స్కూల్లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

- ముఖ్య అతిథులుగా స్వామి స్థిత ప్రజ్ఞానంద సరస్వతి

కోటగిరి, జనవరి 12, నీలగిరి వార్త న్యూస్

కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద హై స్కూల్ యందు రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు గోగినేని శివ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వామి స్థితాప్రజ్ఞనంద సరస్వతి హాజరై వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ. వివేకానందుడి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని సూచించారు. యువత వివేకానంద స్వామిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన బోధనలను స్ఫూర్తిని నింపుకోవాలని సూచించారు. ఆత్మవిశ్వాసం క్రమశిక్షణ పెరుగుదలకు శ్రీ వివేకానందుడే స్ఫూర్తిదాయకమన్నారు . ఈ కార్యక్రమంలో బోధన్ ఎసిపి శ్రీనివాస్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్ జిల్లా అధ్యక్షులు బుస్స ఆంజనేయులు కోశాధికారి కరిపే రవీందర్ జిల్లా కార్యవర్గ సభ్యులు సూర్యనారాయణ హనుమంతరావు సర్పంచ్ బర్ల మధుకర్ మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ యువ నాయకులు మాశెట్టి ఆదిత్య గుప్తా రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు గోగినేని శివ శ్రీనివాస్ సభ్యులు హన్మంత్ రావు రవిచంద్ర గదరాశి గంగాధర్ శివ చరణ్ బర్ల రమేష్ నితిన్ చంద్ర రక్తదానం చేసిన యువకులు శ్రీ వివేకానంద హై స్కూల్

ప్రిన్సిపాల్ రజిని, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మేడారం మహా జాతర ముఖ్యమైన తేదీలను ఖరారు చేసిన తెలంగాణ ప్రభుత్వం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

జనవరి 14 – గుడిమేలిగే పండుగబిజనవరి 21 – మండమెలిగే పండుగజనవరి 27 – మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు మేడారానికి పయనం ఇదే రోజున సమ్మక్క – సారలమ్మ తాడ్వాయి మండలంలో గల కన్నెపల్లి నుంచి జంపన్న బయలుదేరి మేడారంలోని గద్దెకు చేరుకుంటారుజనవరి 28 – కన్నెపల్లి నుంచి సారలమ్మ దేవత, ఏటూరునాగారం మండలంలో గల కొండాయి నుంచి గోవిందరాజులు, మహబూబాబాద్ జిల్లా నుంచి బయలుదేరిన పగిడిద్దరాజులు గద్దెకు చేరుకుంటారుజనవరి 29 – సమ్మక్క దేవత చిలుకలగుట్ట నుంచి బయలుదేరి గద్దెపైకి చేరుకుంటారుజనవరి 30 – భక్తులు ప్రత్యేక పూజలు, మొక్కులు తీర్చుకోవడంజనవరి 31 – దేవతల వన ప్రవేశంఫిబ్రవరి 4 – తిరుగువారం పండుగ, మహా జాతర ఉత్సవాల ముగింపుబి

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, ఈ నెల 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం పిమ్మట ఈ నెల 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు మున్సిపాలిటీలలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని

తెలిపారు. తుది ఓటరు జాబితా ప్రకటన, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించి, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, సెక్టోరియల్ అధికారులు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థా నిక సంస్థ లు అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ కమిషనర్ లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా, గోదావరి జలాలు ఆంధ్రాకు తాకట్టు

బీజేపీ కనుసన్నల్లో దుర్మార్గం అంతా సాగుతోంది

మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి విమర్శలు

హైదరాబాద్,జనవరి 12 నీలగిరి వార్త..

కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా, గోదావరి జలాలను ఆంధ్రాకు తాకట్టు పెడుతున్నదని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి విమర్శించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ నాయకులు కేవలం పదవుల కోసం, రాజకీయ ప్రయోజనాల కోసమే కృష్ణా, గోదావరి జలాలను ఆంధ్రాకు తాకట్టు పెడుతున్నరని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న పోలవరం–నల్లమల సాగర్‌పై తెలంగాణ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు డైరెక్షన్‌లో సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిందని, ఆ బలహీనమైన పిటిషన్ చెల్లదని సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందని జగదీష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కనుసన్నల్లో ఈ దుర్మార్గం అంతా జరుగుతున్నదని తెలిపారు. హంగు ఆర్భాటంతో సుప్రీంకోర్టుకు వెళ్లిన తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. బయటకు వచ్చిన తర్వాత మొహం చూపించకుండా వెళ్ళిపోయాడని అన్నారు. సుప్రీంకోర్టులో విచారణ అర్హత లేని పిటిషన్ వేసినప్పుడే వీళ్లకు తెలంగాణ ప్రయోజనాలపట్ల సోయి లేదనే విషయం తేలిపోయిందని విమర్శించారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు వాటాల పంచాయతీ, ఢిల్లీకి మూటలు పంపించడమే సరిపోతుందని అన్నారు. రాష్ట్ర సర్కారులోని ఏ శాఖలో ఏం జరుగుతుందో మంత్రులకే తెలియడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం దొంగల చేతిలో ఉన్నదని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎ÷–లాట్ల దందా తప్ప మరొకటి తెలియదని విమర్శించారు.

అభివృద్ధి అంటే మాటలు కాదుడ ప్రజల జీవితాల్లో కనిపించే మార్పే నిజమైన అభివృద్ధి“

- చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్, చేవెళ్ల శంకర్ పల్లి మున్సిపాలిటీలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి “దామోదర రాజనరసింహ“ , తెలంగాణ రాష్ట్ర రోడ్డు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి “కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి“ చేవెళ్ల ఎంపీ “కొండా విశ్వేశ్వర్ రెడ్డి“ స్థానిక శాసనసభ్యులు “కాలే యాదయ్య“ తాండూర్ ఎమ్మెల్యే “బుయ్యని మనోహర్ రెడ్డి“ .. మొయినాబాద్ మునిసిపాలిటీ అజీజ్ నగర్ సమీపంలో గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద 15 కోట్ల మునిసిపాలిటీ నిధుల శంకుస్థాపన చేశారు. మొయినాబాద్ పట్టణంలో చందానగర్ నుండి కవేలిగూడ (మం. షాబాద్) వరకు 30 కోట్ల నిధులతో రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేశారు. చేవెళ్ల పట్టణంలో పలు అభివృద్ధి పనులకు 15 కోట్ల నిధులతో శంకుస్థాపన చేశారు. చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల 17.5 కోట్ల నిధులతో నూతన ఆసుపత్రి భవనముకు శంకుస్థాపన చేసి, ఆసుపత్రిలో తిరిగి సందర్శించారు. శంకర్ పల్లి పట్టణంలో పలు అభివృద్ధి పనులకు 15 కోట్ల నిధులతో శంకుస్థాపన చేసి, మున్సిపాలిటీకి సంబంధించిన నూతన జేసీబీని ప్రారంభించారు. అనంతరం చేవెళ్ల పట్టణంలోని కే.జీ.ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన చేవెళ్ల నియోజకవర్గ “నూతన సర్పంచులకు“ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు “కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి“ స్థానిక శాసనసభ్యులు “కాలే యాదయ్య“ తాం

డూర్ ఎమ్మెల్యే “బుయ్యని మనోహర్ రెడ్డి“ పాల్గొని, సర్పంచులకు శాలువాలతో సన్మానించారు. మొయినాబాద్ మునిపాలిటీ హిమాయత్ నగర్ చౌరస్తా దగ్గర వివిధ అభివృద్ధి పనులకు 15 కోట్ల నిధులతో శంకుస్థాపన చేశారు. 9మొయినాబాద్ మునిసిపాలిటీ చిలుకూరు బాలాజీ ఆలయ ప్రాంగణంలో మున్సిపల్ ఘనవ్యర్థాల నిర్వాహణ ప్లాంట్ ఆస్పిరేషన్ టాయిలెట్స్ వసతి గదులు (అకామిడేషన్ రూమ్స్) 2.42 కోట్ల నిధులతో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సుప్రీం సాక్షిగా రేవంత్ ద్రోహబుద్ది

పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌కు లైన్ క్లీయర్

అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు ద్రోహం

మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణ

హైదరాబాద్,జనవరి 12 నీలగిరి వార్త..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్రోహ బుద్ధి సుప్రీంకోర్టు సాక్షిగా బట్టబయలయ్యిందని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. పోలవరం–నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్ కేసులో తెలంగాణ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు అర్హత లేదని సోమవారం సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. ఈ విషయంపై హరీష్ రావు ఒక వీడియోను విడుదల చేశారు. నాడు బీఆర్ఎస్ హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో రైతులతో రిట్ వేయించి మరీ ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టుకు స్టే సాధిస్తే, ఇక్కడి చేతగాని కాంగ్రెస్ సర్కారు మాత్రం ఉద్దేశపూర్వకంగానే విచారణ అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఈ మాత్రం దానికి ఉత్తమ్ కుమార్ సూటు బూటు వేసుకొని ఢిల్లీ దాకా పోవాల్సిన అవసరం ఉందా? అంటూ ప్రశ్నించారు. సివిల్ సూట్ ్ఞ÷ల్ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్పడం అంటే, పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టు కట్టుకోవడానికి ఏపీకి గడువు ఇవ్వడమేనని స్పష్టం చేశారు. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక వాదనలు కూడా వినడం అనేది ఏండ్లు గడిచినా ముగియని కథేనని అన్నారు.బలహీనమైన రిట్టు వేసి సంక్రాంతి పండుగ సందర్భంగా రేవంత్ చంద్రబాబుకు గురు దక్షణ చెల్లించుకున్నాడని విమర్శించారు. గురుదక్షిణ కోసం తెలంగాణకు ద్రోహం చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. తప్పుకుండా పోరాటం చేస్తామని హరీష్ రావు వెల్లడించారు.

ఘనంగా ముగిసిన 3వ నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం

- .అస్సామీ చలనచిత్రం 'జాయిఫూల్' అత్యంత ప్రతిష్టాత్మకమైన డాక్టర్ జుబీన్గార్గ్ మెమోరియల్ ఉత్తమ చలనచిత్ర అవార్డును గెలుచుకుంది; దహిని-ది విచ్ చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా రాజేష్ టచ్‌రివర్ పురస్కారం అందుకున్నారు.

హైదరాబాద్ నీలగిరి వార్త..

రెండు అద్భుతమైన రోజుల సినిమా శ్రేష్ఠత, సృజనాత్మక మార్పిడి మరియు సాంస్కృతిక వేడుకల తర్వాత నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం యొక్క మూడవ ఎడిషన్ ఈరోజు ముగిసింది. ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్స్ , రాజ్ భవన్ సంస్కృత ఆడిటోరియంలో నిర్వహించిన ఈ ఉత్సవం, భారత దేశం , విదేశాల నుండి చిత్రని ర్మాతలు, కళాకారులు, పరిశ్రమ అనుభవజ్ఞులు , సినిమా ఔత్సాహికులను ఒకచోట చేర్చే శక్తివంతమైన వేదికగా ఉద్భవించింది. రెండు రోజుల ఉత్సవంలో విభిన్న స్వరాలు, ఇతివృత్తాలు, సినిమా శైలులను ప్రతిబింబించే ఫీచర్ ఫిల్మ్‌లు, షార్ట్ ఫిల్మ్‌లు, షార్టర్ ఫిల్ములు , డాక్యుమెంటరీలలో అద్భుతమైన చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం దాన కిషోర్, ఐఏఎస్ హాజరయ్యారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సి ప్రియాంక ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులలో జాతీయ చలనచిత్ర అవార్డుల సీనియర్ డైరెక్టర్ & ఛైర్మన్ శ్రీ వివిఎన్ ఆదిత్య; నటుడు, డైరెక్టర్ అశోక్ కుమార్. ఎస్ వి ఎఫ్ ఎఫ్ వి ప్రిన్సిపాల్ అజిత సురభి తదితరులు ఉన్నారు.ఉత్సవం 2వ రోజున జరిగిన ప్యానెల్ చర్చలో సీమా బిశ్వాస్, కార్లిటామౌహిని, మనోజ్ నంద్వానా, జాదుమోని దత్తా, డాక్టర్ పద్మిని నాగులపల్లి, సతీష్, వై రవిశంకర్ మరియు ఫెస్టివల్ డైరెక్టర్ డాక్టర్ జున్మోని దేవి ఖౌండ్ వంటి ప్రముఖ వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సెషన్‌ను సునీతా కృష్ణన్ మోడరేట్ చేశారు. ఈ చర్చలో సామాజిక మార్పు, స్వతంత్ర చిత్రనిర్మాణం, డిజిటల్ యుగంలో కథనం వంటి వాటిపై సంభాషణలు జరిగాయి. ఈ ఫిల్మ్ ఫెస్టివల్ లో విభాగాల వారీగా విజేతలు ఈ క్రింది విధంగా ఉన్నారు.ఫీచర్ ఫిల్మ్‌లు:cఉత్తమ ఫీచర్ ఫిల్మ్: జుయ్‌ఫూల్‌రెండవ ఉత్తమ ఫీచర్ ఫిల్మ్: ఘర్cమూడవ ఉత్తమ ఫీచర్

ఫిల్మ్: దాహిని ది విచ్cజ్యూరీ ప్రత్యేక అవార్డు: కుహిపాత్cఉత్తమ నటుడు (పురుషుడు): బిష్ణుఖర్గోరియా (ఆకాష్తేను నోదిర్ నామ్)cఉత్తమ నటి (మహిళ): ఆకాంక్ష యాదవ్ (ఘర్)cఉత్తమ బాలనటులు: నిహార్కశ్యప్, సానిదుల్ ఇస్లాం, మణిక్ అలీ (కుహిపాత్)cఉత్తమ దర్శకుడు: రాజేష్ టచ్‌రివర్ (దాహిని ది విచ్)లఘు చిత్రాలు:cఉత్తమ లఘు చిత్రం: క్యారెక్టర్cరెండవ ఉత్తమ లఘు చిత్రం: అబశేషోత్cమూడవ ఉత్తమ లఘు చిత్రం: మనితశుభ్వంcజ్యూరీ ప్రత్యేక అవార్డు: చోర్cఉత్తమ దర్శకుడు: హిమజ్యోతిత లుక్దార్ (ఇలిష్)cఉత్తమ నటుడు (పురుషుడు): సన్నీ కవాలే (చోరి)cఉత్తమ నటి (మహిళ): సీమా బారువా (అబశేషోత్)చిన్న చిత్రాలు:cఉత్తమ చిన్న చిత్రం: దట్ అగ్లీ గ్రీన్ ప్లానెట్cరెండవ ఉత్తమ చిన్న చిత్రం: శేష్ చితిcమూడవ ఉత్తమ చిన్న చిత్రం: ఓమ్నిప్రెసెంట్ డాక్యుమెంటరీ చిత్రాలు: cఉత్తమ డాక్యుమెంటరీ చిత్రం: గోల్డెన్త్రెడ్cరెండవ ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రం: ది ఎలిఫెంట్ హెవెన్cమూడవ ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రం: పాపా ఫ్రమ్డార్క్‌నెస్ టు ది లైట్cఉత్తమ నటుడు (పాపులర్): సమిత్ చౌదరి (డాక్టర్ నిశాంత్)ముగింపు సందర్భంగా ఫెస్టివల్ డైరెక్టర్ డాక్టర్ జున్మోని దేవి ఖౌండ్ పాల్గొన్న వారందరికీ, జ్యూరీ సభ్యులకు, భాగస్వాములకు, స్వచ్ఛంద సేవకులకు మరియు ప్రేక్షకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ, “నిరి9 అంటే నిర్భయమైన రీతిలో కథ చెప్పడం మరియు అర్థవంతమైన సినిమా. ఈ రెండు రోజులు సినిమాలు సంస్కృతులను అనుసంధానించగలవని, శాశ్వత ప్రభావాన్ని సృష్టించగలవనే మా నమ్మకాన్ని పునరుద్ఘాటించాయి”అని అన్నారు.

చలానా పడగానే..ఖాతాలో కట్ కావాలి

ఆ మేరకు బ్యాంక్‌తో అనుసంధానించండి

అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో సిఎం రేవంత్

హైదరాబాద్,జనవరి 12 నీలగిరి వార్త..

వాహనాలకు చలానాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీసులకు కీలక సూచనలు చేశారు. అవి ఎంతోకాలం పెండింగ్‌లో లేకుండా వెంటనే వారి ఖాతాల నుంచి కట్ అయ్యేలా చూడాలన్నారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ ప్రచార కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. వాహనం పై చలాన్ పడిన వెంటనే బ్యాంక్ ఖాతా నుంచి డబ్బులు కట్ అయ్యేలా చూడాలన్నారు. యజమాని వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేయించడానికి వచ్చినప్పుడే బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకోండి. ఆ వివరాలు సింక్ చేయండి. చలాన్ పడిన వెంటనే ఆటోమేటిక్‌గా డబ్బులు ఖాతా నుంచి కట్ కావాలని రేవంత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల దేశ జీడీపీలో 3 శాతం మేర నష్టం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి నిమిషానికో రోడ్డు ప్రమాదం జరుగుతోందని, 3 నిమిషాలకో ప్రాణం పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాద నివారణకు పోలీసుశాఖ ప్రణాళిక చేపట్టిందన్నారు. రాష్ట్ర పోలీసు వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. సమాజంలో కొందరి నిర్లక్ష్యం మరొకరికి ప్రాణాపాయంగా మారుతోంది. రోడ్డు ప్రమాదాలపై విద్యార్థి దశలోనే అవగాహన కల్పించాలి. ఫిజికల్ క్రైమ్‌తో పాటు సైబర్ నేరాలు భారీగా పెరిగిపోయాయి. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. వీటి నియంత్రణలో హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం అరైవ్ అలైవ్ అనే ఈ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇందులో పోలీసులు, రవాణా శాఖ పని మాత్రమే కాదు.. ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. గతేడాది రోడ్డు ప్రమాదాలు పెరిగినా.. విస్తృత అవగాహనతో మరణాల సంఖ్య తగ్గిందని చెప్పారు. అందరూ కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. జనవరి 13 నుంచి 24 వరకు పది రోజుల పాటు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి పొన్న ప్రభాకర్, డిజిపి శివధర్ రెడ్డి, సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

స్వామి వివేకా నంద 164 వ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రోజున అఖిలభారతీయ గ్రాహక పంచాయతీ ఆధ్వర్యంలో కరీంనగర్ హౌసింగ్ బోర్డు కాలనీ లోనీ గ్రంధాలయం, సీనియర్ సిటిజన్ కార్యాలయాల ఆవరణలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద స్వామి పటానికి అఖిల భారతీయ గ్రాహక పంచాయతీ అధ్యక్షులు నలువాల రాజేందర్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వివేకానంద స్వామి జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా వక్తలు స్వామి వివేకానంద బోధనల ఆశయాల గురించి మాట్లాడారు. 7 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆకుల ప్రకాశ్ , బిఈడికళాశాల ప్రిన్సిపాల్ ఎన్ సుదర్శన్ రామచంద్రమిషన్ ధ్యాన శిక్షకుడు మాస్టర్ రామకృష్ణ రెడ్డి , యువనేత ఉదయ్ లు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి నిచ్చే స్వామి వివేకానంద వారి సందేశాలను యువత గ్రహించి వారి ఆశయాల కు అనుగుణంగా ప్రవర్తనలను అలవర్చుకోవాలని యువతకు పిలుపు నిచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల ప్రకాశ్, నల్ల సుదర్శన్, సీనియర్ సిటిజన్ కమిటీ అధ్యక్షులు చందా సుధాకర్ , వివేకానంద యూత్ సభ్యులు స్పందన్ సంజీవ్, శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, రాంరెడ్డి, లక్ష్మీనారాయణ,గూడెల్లి రాజకుమార్ తోట సాగర్, తోట సతీష్ అఖిల భారతీయ గ్రాహక పంచాయతీ ఉపాధ్యక్షులు గంద్ర సత్యనారాయణ రావు , సెక్రటరీ సురభి శ్రీధర్, జిల్లా కార్య నిర్వాహకుడు నాగమల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ ,కరీంనగర్ ,హుజురాబాద్ తాలూకా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి , జిల్లా కార్యదర్శి శ్రీ వి. శంకరయ్య ఆధ్వర్యంలో స్థానిక కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగింది. సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి, 2026 సంవత్సరం క్యాలెండర్‌ను తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమానికి ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి , జేఏసీ కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు ముఖ్య అతిథులుగా విచ్చేశారు సందర్భంగా జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి మరియు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉద్యోగుల సంక్షేమానికి సంఘం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి రాష్ట్ర నాయకులు సర్దార్ హర్వీందర్ సింగ్ పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం పట్టణ అధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ కార్యదర్శి దురిశెట్టి కొమురయ్య హుజురాబాద్ తాలూకా అధ్యక్షులు గుండబోయిన రమేష్ కార్యదర్శి నల్ల శరత్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మేకల నరసయ్య జిల్లా

మాజీ కార్యదర్శి సిర కొమురయ్య సహ అధ్యక్షులు రాజలింగం కోశాధికారి మహబూబ్ ఉపాధ్యక్షులు కమల్ ఖాన్ , రవీందర్ పద్మావతి ,మధు, రాకేష్ ,సుగుణ ,ఆశిష్ ఎండి బెగ్ ,శంకరయ్య అనిత ,మంజుల సుగుణ ముజీబ్ ,అహ్మద్ ఖాన్, సదానందం, దేవేందర్ ,అరుణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు..!!

- పేకాట, కోడిపందాలపై పటిష్ట నిఘా..
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:

జనవరి 12 :

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి,మంచిర్యాల జోన్‌లలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో పేకాట, కోడిపందాలు, ఇతర చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు కమిషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆకస్మిక వాహన తనిఖీలు, నాకాబందీలు నిర్వహించడంతో పాటు జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో గుర్తించిన కీలక ప్రదేశాలలో సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు.అదేవిధంగా కమిషనరేట్ సరిహద్దు జిల్లాలు, ఇతర రాష్ట్రాల్లోని పోలీస్ స్టేషన్‌లతో సమన్వయం ఏర్పాటు చేసి సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పేకాట,కోడిపందాలు లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలను ఆయన కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపిన ఎర్రం విజయ్ గుప్తా

నీలగిరివార్త కామారెడ్డిజిల్లా ప్రతినిధి

అంతర్జాతీయ వైశ్య సమాఖ్య (ఐవిఎఫ్) కామారెడ్డి జిల్లా ఆధ్యాత్మిక కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎర్రం విజయ్ గుప్తా, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తాను మర్యాదపూర్వకలంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.నమ్మకానికి న్యాయం చేస్తా..ఈ సందర్భంగా విజయ్ గుప్తా మాట్లాడుతూ, తన సేవా దృక్పథాన్ని గుర్తించి, తనపై నమ్మకంతో ఈ బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తాకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆధ్యాత్మిక రంగంలో వైశ్య సమాజాన్ని మరింత చైతన్యవంతం చేస్తానని, తనకు ఇచ్చిన పదవికి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు."సంఘం అప్పగించిన ఈ బాధ్యతను గౌరవంగా భావిస్తున్నాను. ఆధ్యాత్మిక మార్గంలో సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తూ, అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతాను." ఎర్రం విజయ్ గుప్తా, జిల్లా ఆధ్యాత్మిక కమిటీ ప్రధానకార్యదర్శి.ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ ప్రతినిధులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని విజయ్ గుప్తాకి అభినందనలు తెలియజేశారు.

సేవకు పట్టాభిషేకం: ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా ఎర్రం చంద్రశేఖర్ గుప్తా, ఆధ్యాత్మిక కార్యదర్శిగా విజయ్ గుప్తా

నీలగిరివార్త జిల్లాప్రతినిధి

నిరంతర సేవా పథంలో నడుస్తూ, ఆధ్యాత్మిక చింతనతో సమాజ హితాన్ని కోరే వ్యక్తిత్వాలకు తగిన గుర్తింపు లభించింది. గత రెండు దశాబ్దాలుగా ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజల హృదయాల్లో నిలిచిన ఎర్రం సోదరులకు అంతర్జాతీయ వైశ్య సమాఖ్య (ఐ వి ఎఫ్)లో కీలక బాధ్యతలు దక్కాయి.ప్రముఖ సేవా తత్పరులు ఎర్రం చంద్రశేఖర్ గుప్తా కామారెడ్డి జిల్లా ఐవీఎఫ్ అధ్యక్షుడిగా, ఎర్రం విజయ్ గుప్తా ఐవీఎఫ్ ఆధ్యాత్మిక కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిని ఈ పదవులకు ఎంపిక చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.రెండు దశాబ్దాల సేవా ప్రస్థానంఎర్రం సోదరులు గత 20 ఏళ్లుగా నిరుపేదల ఆకలి తీర్చడమే పరమావధిగా పనిచేస్తున్నారు. ముఖ్యంగా: లి అమావాస్య అన్నదానం: ఏళ్లుగా విరామం లేకుండా ప్రతి పౌర్ణమికి నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం వేలాది మందికి ఆసరాగా నిలుస్తోంది. లి ఆధ్యాత్మిక సేవ: 'అమ్మ భగవాన్' ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తూ, అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ సమాజంలో సానుకూలతను నింపుతున్నారు. సామాజిక బాధ్యతఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలో వీరు ఎప్పుడూ ముందుంటారు.ముఖ్య అతిథిగా ఉప్పల్ శ్రీనివాస్ గుప్తాఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ శ్రీనివాస్ గుప్తా, తన బాబాయి కుమారులైన ఎర్రం కుటుంబ సభ్యులకు ఐవీఎఫ్ బాధ్యతలు అప్పగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సేవే మార్గంగా ముందుకు సాగుతున్న వీరు, ఐవీఎఫ్ సంస్థను మరింత బలోపేతం చేస్తారని ఆయన ఆకాంక్షించారు.కిక్కిరిసిన సభా ప్రాంగణంఈ వేడుకకు కామారెడ్డి జిల్లా నలుమూలల నుండి భారీ ఎత్తున అభిమానులు, వైశ్య ప్రముఖులు మరియు కార్యకర్తలు తరలివచ్చారు. ఎర్రం సోదరుల నియామకం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ముగింపు:"పదవి అనేది ఒక బాధ్యత మాత్రమే కాదు, మరింత సేవ చేసేందుకు దక్కిన అవకాశం" అని నమ్మే ఎర్రం చంద్రశేఖర్ గుప్తా మరియు విజయ్ గుప్తాల నాయకత్వంలో కామారెడ్డి జిల్లాలో ఐవీఎఫ్ మరిన్ని సేవా శిఖరాలను అధిరోహించాలని కోరుకుందాం అని వీరిని ఘనంగా సన్మానం చేసిన ఐవిఎఫ్ స్టేట్ యూత్ వైస్ ప్రెసిడెంట్ కొండ శైలేంద్ర గుప్తా తెలియజేశారు.



40 వార్డులో సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్ ప్రారంభం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వయో వృద్ధులకు వారి ఆరోగ్య, మానసిక స్థితిని మెరుగుపరచి వారి శేష జీవితం సుఖవంతంగా ఉండటానికి సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్ను 40వ వార్డులో ప్రారంభించుకోవడం జరిగింది. కామారెడ్డి పట్టణంలోని40 వార్డు రుక్మిణి కుంటలో గల గ్రంథాలయం ఆధునీకరణను సంతరించుకుని సీనియర్ సిటిజెన్ డే కేర్ సెంటర్ గా రూపుదిద్దుకుంది,ఇట్టి కార్యక్రమాన్ని వర్చువల్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా మన వార్డులో కూడా ప్రారంభించడం జరిగిందని, వార్డు కౌన్సిలర్ విజయభాస్కర్ గౌడ్ అన్నారు. మన వార్డులోని సీనియర్ సిటిజన్ వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని వార్డు కౌన్సిలర్ విజయభాస్కర్ గౌడ్ తెలిపారు. అనంతరం వార్డుకు చెందిన శంకర్, హస్సన్ మాట్లాడుతూ 40వ వార్డు వయోవృద్ధుల కొరకు ప్రత్యేకంగా చొరవ తీసుకొని వారి ఆరోగ్య మానసిక స్థితిని మెరుగుపరిచే విధంగా వారి శేష జీవితం సుఖవంతంగా ఉండడానికి సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్ ను మన వార్డుకు తెప్పించినందుకు వార్డు కౌన్సిలర్ విజయ భాస్కర్ గౌడ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ వారు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం

- రక్తదానంలో కృషి చేస్తున్న సంస్థలకు జాతీయ పురస్కారాలను అందజేత - 147 యూనిట్ల రక్తసేకరణలి రక్తదాతలను అభినందించిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాణి,ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్స్ లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నే షనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం కావడం జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్,న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి,ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తలు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమయని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఈ మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన డాక్టర్ బాలు,జమీల్ హైమద్,డాక్టర్ వేద ప్రకాష్, డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, ఎర్రం చంద్రశేఖర్, గంప ప్రసాద్ లను అభినందించడం జరిగింది..వివేకానంద జయంతిని పురస్కరించుకొని కామారెడ్డి రక్తదాతల 19వ వార్షికోత్సవం సందర్భంగా జాతీయస్థాయిలో రక్తదాన కార్యక్రమాలలో కృషి చేస్తున్న సంస్థలకు,రక్తదాన శిబిరాలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు,2025వ సంవత్సరంలో మూడు సార్లు రక్తదానం చేసిన ఉత్తమ రక్తదాతలకు, రక్తదాన శిబిరాలకు సహకరిస్తున్న వారికి మోటివేటర్ అవార్డులను ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు అందజేయడం జరిగింది.రక్త దాతల సేవలు వెలకట్టలేని వని వారిని అభినందించాలని ఉద్దేశంతోనే ప్రతి సంవత్సరం ఈ అవార్డుల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, రక్తదాతల సేవలను గుర్తించాల్సిన బాధ్యత సమాజం పైన ఉన్నదని అన్నారు.హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు వారి సహకారంతో రక్తదానం చేసిన రక్తదాతలకు బ్యాగులను అందజేసి తల సేమియా సికిల్స్ సొసైటీ,కెబిఎస్ బ్లడ్ బ్యాంక్,సిటీ న్యూరో,స్పర్శ, మాతృశ్రీ,మోక్ష, వేద గ్యాస్ట్రో వైద్యశాలలు,ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఫౌండేషన్ సహకారంతో అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని 78 మందికి అవార్డులను అందజేసి అభినందించడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా రక్తదాన శిబిరాల నిర్వహిస్తామని రక్త కొరతతో ఏ ఒక్కరు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతోనే ఈ సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిన నర్సంపేట కాంగ్రెస్ నేత

హైదరాబాద్,జనవరి 12 నీలగిరి వార్త

నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉన్న తక్కలపల్లి రవీందర్ రావు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. రవీందర్ రావు పదేళ్లుగా నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ కన్వీనర్‌గా, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. గతంలో ఆయన రెండుసార్లు ఎంపీపీగా , సింగిల్ విండో చైర్మన్‌గా పనిచేసి నియోజకవర్గంలో మంచి పట్టు సాధించారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు , మోసపూరిత వైఖరిని నిరసిస్తూ, ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ చేరిక నర్సంపేట నియోజకవర్గ రాజకీయాల్లో, ముఖ్యంగా నర్సంపేట మున్సిపాలిటీ , ఖానాపురం మండలాల్లో బీఆర్ఎస్ పార్టీకి కొండంత అండగా నిలుస్తుందని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. క్షేత్రస్థాయిలో బలమైన క్యాడర్ ఉన్న రవీందర్ రావు పార్టీలోకి రావడం శుభపరిణామమని, రాబోయే రోజుల్లో పార్టీ మరింత పటిష్టం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

శ్రీ త్యాగరాజ స్వామివారి ఆరాధనోత్సవాలు ముగింపు వేడుక ఘనంగా

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడలో నిర్వహించిన నాదబ్రహ్మ శ్రీ త్యాగరాజ స్వామివారి ఆరాధనోత్సవాలు 2026 ఐదవ రోజున ఘనంగా ముగిశాయి. జనవరి 8 నుంచి 12వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఈ ఆరాధనోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయిసోమవారం (12-01-2026) రాత్రి 7.00 గంటలకు పండితుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల్లో పాల్గొని విశేష సేవలందించిన పండితులు, కళాకారులు, అలాగే ఆరాధనోత్సవాల నిర్వహణకు సహకరించిన ఆలయ సిబ్బందిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి గౌరవనీయులు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారికి స్వామివారి శేష వస్త్రం మరియు లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తుల సహకారం, సిబ్బంది సమన్వయంతో ఆరాధనోత్సవాలు విజయవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు నాదబ్రహ్మ త్యాగరాజ స్వామి వారి కీర్తనలు భక్తుల హృదయాలను పరవశింపజేశాయని పేర్కొన్నారు.వారి వెంట ఆలయ ఈవో రమాదేవి మరియు ఆలయ అర్చకులు వేద పండితులు ఆలయ ఉద్యోగులు ఉన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయాలి

- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

అభివృద్ధి ఎవరు చేస్తున్నారో చూసి ఓటు వేయాలని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ కోరారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని సరంపల్లి, పాత రాజంపేటలో అంతర్గత రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ పనులను సోమవారం ప్రారంభించారు. అలాగే టేక్రియాల్ గ్రామంలో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం అడ్లూరు గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయినేజీల పనులకు షబ్బీర్అలీ శంకుస్థాపన చేశారు. పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సభలో మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పట్టణంలో తాము చేసిన అభివృద్ధిని చూపిస్తూనే ప్రజల ముందుకు వస్తున్నామన్నారు.విద్వేష ప్రసంగాలు ఎవరి కడుపు నింపవని, ఆ మాటలు మనుషుల మధ్య దూరాన్ని మాత్రమే పెంచుతాయని షబ్బీర్ అలీ అన్నారు. రెచ్చగొట్టే మాటలకు మోసపోకుండా అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. అభివృద్ధే తమ అజెండా అని, మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. తాము చేసిన పనులను చూసి ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నామన్నారు. మతాల మధ్య విద్వేషాలు సృష్టించే వారికి ఓటుతో బుద్ధి చెప్పి వారిని ఇంటి వద్దే కూర్చోబెట్టాలని సూచించారు. సమస్యలను పరిష్కరించే వారికే అండగా ఉండాలని, ప్రజల కష్టసుఖాల్లో తోడుంటూ, నిత్యం అందుబాటులో ఉండే కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు తెలపాలన్నారు. కామారెడ్డి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను వేగవంతం

చేస్తోందన్నారు..కాంగ్రెస్ లో పలువురి చేరిక.పట్టణంలోని పలు వార్డులకు చెందిన కార్యకర్తలు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధిని చూసి ఇతర పార్టీల నుంచి నేతలు స్వచ్ఛందంగా తమ పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. కామారెడ్డి పట్టణ అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమని, కొత్తగా చేరిన వారందరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ చేరికలతో కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొందని, రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని పేర్కొన్నారు.

అనారోగ్యంతో ఆమాలి కార్మికుని మృతి పట్ల కుటుంబానికి ఆమాలి సంఘం ఆర్థిక సహాయం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బూర్ల రాజయ్య కార్మికుని మృతిపట్ల సంఘ నేతలు పొలాస నరేందర్, గజ్జెల శేఖర్,గుండం బాలయ్యలు ప్రగాఢ సానుభూతిని తెలిపారురాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన బూర్ల రాజయ్య తండ్రి నర్సయ్య వయస్సు 45 ఏండ్లు అనారోగ్యంతో మృతి చెందగా,ఈ రోజు రాజయ్య స్వాగ్రామంలోని నివాసానికి వెళ్లి అతని కుటుంబానికి 5,000 రూపాయలు నగదు,50 కిలోల బియ్యాన్ని హమాలీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గజ్జెల శేఖర్,హమాలీ సంఘ నేతలు గంగాధర రాజ్ కుమార్, గురగల్ల శ్రీనివాస్,చంద్రగిరి బాబు,గురగల్ల రాజయ్య,చంద్రగిరి శ్రీను,లింగంపల్లి ప్రవీన్లు సహాయాన్ని అందజేశారు.హమాలీ కార్మికుడు బూర్ల రాజయ్య మృతి పట్ల మండల హమాలీ సంఘం గౌరవ అధ్యక్షులు పొలాస నరేందర్,మండల ప్రధాన కార్యదర్శి గుండం బాలయ్య,పిట్టల లచ్చయ్య,స్వామి తదితరులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద హమాలీ బూర రాజయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సంఘ గౌరవ అధ్యక్షులు పొలాస నరేందర్ ప్రభుత్వాన్ని,మండల అధికారులను కోరారు.

నర్సింగాపూర్ గ్రామ రైతులకు వరి పంటల కు సకాలంలో నీరు అందించాలి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

పంట పొలాలకు సకాలంలో స్థానిక కాలువ ద్వారా నీటిని విడుదల చేసి చెరువుల చేసి నీటిని నింపాలని స్థానిక తాహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నర్సింగాపూర్ గ్రామ రైతులకు మా గ్రామంలో ఎల్లంపల్లి కాల్వ ద్వారా గ్రావిటీ కెనాల్ కలదు ఈ కెనాల్ ద్వారా స్థానికంగా ఉన్న చెరువులు నింపి రైతులను ఆదుకోవాలని విన్నవిస్తున్నాం ఇప్పటినుండి ఎండాకాలం అయిపోయే లోపల స్థానిక కాలువలో గాని అలాగే చెరువుల లో పూర్తిస్థాయిలో నింపినట్లైతే రైతులకు పండించిన పంట చేతికి రావడం జరుగుతుంది కావున తమరు సంబంధించిన అధికారులతో మాట్లాడి త్వరగా కాలువ వచ్చి నీటితో నింపివలసిందిగా విన్నవించడం జరిగింది

సకాలంలో నీటిని విడుదల చేయకపోతే రైతులు అందరం కలిసి ప్రభుత్వనికి వ్యతిరేకంగా ఎంతటి పోరాటంగా సిద్ధంగా ఉంటాం తెలియచేయటం జరిగింది

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు పెరుక గంగరాజు, కుంట పర్శరాములు, ఉప్పుల అంజయ్య, ముప్పిడి సత్తయ్య, చింతకుంట శ్రీనివాస్ కట్ల రాజు కొలకాని నరేష్, ఉప్పుల నవీన్ కుమార్ మామిడాల శ్రీనివాస్ చిట్యాల రాజు రైతులు పాల్గొన్నారు

శ్రీ గోదారంగనాథస్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనారావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో శ్రీ గోదా రంగనాథస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నారు.అనంతరం కనగర్తి గ్రామంలో యంగ్ పవర్ యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.



వేములవాడ పట్టణంలో ఐసిడిఎస్ సీడీపీఓ భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ సిడిపిఓ భవనం ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఐసీడీఎస్ సీడీపీఓ భవనాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ లక్ష్మీరాజాం పంచాయతి రాజ్ డిఈ విష్ణువర్ధన్ వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ అర్బన్ తాహసిల్దార్ విజయ ప్రకాష్ సిడిపిఓ సౌందర్య ఏసీడిపిఓ సుచరిత కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంజమ్మ మమత గంగ లక్ష్మి సరిత కనకమ్మ ఐసిడిఎస్ సిబ్బంది అంజలి రాజ్ కుమార్ అంగన్వాడి టీచర్లు అర్బన్ మరియు వేములవాడ పరిధిలోని టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

లింగంపల్లి గ్రామంలో ఆర్థిక సామాజిక ఆరోగ్య సర్వే ప్రారంభం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త;

ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్ మెంట్ (ఐ.ఎస్.ఆర్.డి)స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లింగంపల్లి గ్రామంలో నివసిస్తున్న ప్రజల జీవన స్థితిగతులను సమగ్రంగా అర్థం చేసుకునే ఉద్దేశంతో ఆర్థిక, సామాజిక మరియు ఆరోగ్య సర్వే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సర్వే ద్వారా గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి ప్రభుత్వ మరియు వివిధ సంక్షేమ సంస్థల పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడేలా అవసరమైన కార్యక్రమాలు రూపొందించడానికి ఈ సర్వే ఉపయోగపడనుంది.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఒక వారధిగా నిలుస్తూ, గ్రామ సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని పలు అభివృద్ధి చర్యలు చేపట్టనున్నారు.అనంతరం సర్వే పోస్టర్ లను ఉప సర్పంచ్ ఎడ్ల గంగారం గ్రామ ప్రజలు యువత ఆవిష్కరించారు.కార్యక్రమ వివరాలు:కార్యక్రమం పేరు: లింగంపల్లి గ్రామ ఆర్థిక, సామాజిక, ఆరోగ్య సర్వేప్రారంభ తేదీ: 12 జనవరి 2026ముగింపు తేదీ: 19 ఫిబ్రవరి 2026ప్రదేశం: లింగంపల్లి గ్రామంగ్రామ ప్రజలందరూ ఈ సర్వేకు సహకరించి, అవసరమైన సమాచారం అందించి, తమ అభివృద్ధికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్ అవార్డు అందుకున్న కొడిముంజ ప్రవీణ్ కు సన్మానం

జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సనుగుల సత్యం చారి ఆధ్వర్యంలో

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం చిన్న లింగాపూర్ గ్రామానికి చెందిన కొడుముంజ ప్రవీణ్ విశ్వకర్మ ముద్దుబిడ్డ ఒక అధునాతన యంత్రం రైతులకు సంబంధించిన పరికరం తయారు చేయడం ఆ చేసిన యంత్రానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొంది ఐలాండ్ దేశం వారు ప్రపంచ దేశాల రైతులకు అనుకూలంగా పనిచేసే విధంగా ఉన్నదని గుర్తించి గోల్డ్ మెడల్ అవార్డు ఇవ్వడం జరిగింది . రాజన్న సిరిసిల్ల జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సనుగుల సత్యం చారి ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా 13 మండలాల అధ్యక్షులు సనుగుల రవీందర్ చారి చందనం రవీందర్ చారి తుపాకుల సత్యం చారి సంకోజి సత్తయ్య చారి చందనం సత్తయ్య చారి నర్మల సద్గుణ చారి కలికోట రాజు చారి దేశరాజు కుమార్ చారి కొడుముంజ ప్రవీణ్ చారికి సన్మానం చేయడం జరిగింది ఇచ్చట విశ్వబ్రాహ్మణ ఐక్యత సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి లో 90 దరఖాస్తులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి 90 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు.ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి ఆయా దరఖాస్తులు అధికారులకు ఇస్తూ పెండింగ్ లో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు విక్టర్ మదన్ మోహన్, సీఈఓ చందర్, ఆడియో వీణ, జిల్లా అధికారులు, తదితరులు

ఎల్ ఓసిలను మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజవర్గం కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామానికి చెందిన వి.మల్లేశం కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు



VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor,
Dr.B.R.Ambedkar Telangana
Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.395/CMRF-LOC/2026, Dated:12-01-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:11-01-2026

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Vadnala Mallesham, S/O Ramachandram, H.No 1-85 , Vattimalla, RAJANNA SIRCILLA to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,00,000/-(Rupees Two Lakh Only) to undergo DEB TO DES TO OM1 UNDER OCT.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI SRINIVAS AADI ,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP

Copy to:
Vadnala Mallesham,
S/O Ramachandram,
H.No 1-85 , Vattimalla, RAJANNA SIRCILLA

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

ఐడీఓసీలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

చిత్రపటానికి పూల మాల వేసిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌లి స్వామి వివేకానంద జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేశారు ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్. ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, డీవైఎస్ఓ రాందాస్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు సంఘీభావం తెలిపిన కళాకారులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం వ్యవస్థాపకులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు గఅనుమతితో ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష జనగామ జిల్లా ఉద్యమకారుల ఫోరం కమిటీ ఆధ్వర్యంలో జనగామ సెంటర్లో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో ఉమ్మడి వరంగల్ జిల్లా కళాకారుల విభాగం కన్వీనర్ వెన్నమల్ల వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎలక్షన్ ముందు మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు కళాకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి ఆదేశానుసారం మేరకు జనగామ జిల్లా ఉద్యమకారుల రిలే నిరాహార దీక్షకు సంఘీభావం ప్రకటించనైనదని తెలియజేసారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమ కళాకారులు హనుమకొండ జిల్లా కళాకారుల విభాగం కన్వీనర్ కొలిపాక భాస్కర్ కాజీపేట మండలం కన్వీనర్ నాగుల సుధాకర్ పులిగోర్ల రవీందర్ యాదవ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా పనిదినాలు.. కూలీ అమలు

- గుంతలు తవ్వే కార్యక్రమానికిచెల్లు-చీటీ
- వ్యవసాయానికి ఉపాధిహామీ జోడింపు
- జీ రామ్ జీ పథకంపై దుష్ప్రచారం తగదు
- పాక్, బంగ్లాలో హిందూమహిళలను ప్రధానిని చేయమంటారా
- ఓవైసీ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి సవాల్

హైదరాబాద్,జనవరి 12 నిలగిరి వార్త

వీబీ జీ రామ్‌జీ ఉపాధి హామీ పథకం మీద కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కొత్త చట్టంతో ఈ పథకంలో సాంకేతికత ఉపయోగించామన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడంతో పాటు వంద రోజుల పనిదినాలను 125కి పెంచామన్నారు. వ్యవసాయ సీజన్‌లో కూలీల కొరత లేకుండా.. వ్యవసాయానికి అనుసంధానం చేస్తున్నామన్నారు. వ్యవసాయ సీజన్ లేనప్పుడు 125 పని దినాలు దొరికేలా చూస్తామన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రాలకి అదనపు భారం పడుతుంది. అయితే, కేంద్రం కూడా అదనంగా ఖర్చు పెడుతుంది. కూలీల పేరుతో నకిలీ జాబ్ కార్డులు తయారు చేసే దళారీ వ్యవస్థను నిర్మూలించడమే ఈ చట్టం ఉద్దేశం. నీతి ఆయోగ్ సూచనలతో కొత్త ఉపాధి హామీ పథకంలో మార్పులు చేశాంఅని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని తీసేశారంటూ బీజేపీపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో గతంలో చాలా అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఒక సంవత్సరం ఒకచోట గుంతలు తవ్వితే మరుసటి ఏడాదీ అదే ప్రాంతంలో తవ్వేవారని విమర్శించారు. దేశంలో అనేక మార్పులు, సంస్కరణలు చేస్తున్నామని.. మార్పులకు అనుగుణంగానే ఉపాధి హామీ పథకం పేరును మార్చామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. వీబీ–జీ రామ్ జీ ద్వారా గోడౌన్‌లు నిర్మించాలని నిర్ణయించామని ఆయన వెల్లడించారు. అలాగే వ్యవసాయ రంగానికి దీనిని అనుసంధానం చేస్తామని కూడా మంత్రి వివరించారు. పని ఇవ్వలేని పరిస్థితుల్లోనూ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'ఇది కేవలం గుంతలు తవ్వే పథకం కాదు.. దేశాన్ని అభివృద్ధి చేసే పథకం' అని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు.గ్రామ పంచాయతీలకు అమలు అధికారం కల్పించామని, పని దినాలను 100 నుంచి 125కు పెంచామన్నారు మంత్రి. రాష్ట్రాలకు అదనపు నిధులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. దివ్యాంగులు, వృద్ధులకు కూడా ఉపాధి హామీ కార్డులు ఇస్తామని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. భాజపా గాలివాటంతో గెలుస్తుందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గాలివాటం అయితే దేశంలో మూడుసార్లు అధికారంలోకి ఎలా వచ్చామో చెప్పాలన్నారు. మళ్లీ గెలిచి దేశంలో ప్రధానిగా మోదీ అధికారంలోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి చూపించామన్నారు. హిజాబ్ ధరించే మహిళను ప్రధాని చేయాలని మజ్లీస్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యల పట్ల కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌కు వెళ్లి బొట్టు పెట్టుకునే హిందువును ప్రధాని చేయాలని ఓవైసీ అడుగుతారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌లో హిందువులు లేకుండా చేశారని, బంగ్లాదేశ్‌లో హిందువులను హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో హిందువులు లేకుంటే ప్రజాస్వామ్యం ఉండదన్నారు. మతాల పేరు మీద రాజకీయాలు నడవవని ఓవైసీ గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు.

ఓటర్ లిస్ట్ తప్పులతడకపై బిజెపి ఆందోళన

- తప్పుడు ఓటర్లను తొలగించాలని డిమాండ్- మున్సిపల్ ముట్టడికి యత్నించిన బిజెపి నాయకులు
- అడ్డుకున్న పోలీసులు, ఉద్రిక్తత పరిస్థితి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :

మున్సిపల్ పరిధిలో ఓటర్ లిస్టులలో తప్పుడు పేర్లు నమోదు చేశారని వాటిని తొలగించాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. పాత పాలకవర్గం నేతలు తమకు అనుకూలమైన ఓటర్ల పేర్లు నమోదు చేశారని ఈ విషయంపై మున్సిపల్ అధికారులకు గతంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తప్పుడు ఓట్లను ఓటర్ లిస్ట్ నుంచి తొలగించాల్సి ఉండగా ఇప్పటి వరకు తొలగించలేదని బిజెపి నాయకులు ఆరోపించారు.తప్పుడు ఓటర్లను ఓటర్ లిస్ట్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం ముట్టడికి యత్నించిన బిజెపి నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేసిన బిజెపి నాయకులు వినలేదు. ఓటర్ లిస్టులో తప్పుడు పేర్లు తొలగించాలని డిమాండ్ చేశారు. 49 వార్డులలో ఓటర్ లిస్టులలో తప్పుడు ఓటర్లను నమోదు చేశారని బిజెపి నాయకులు ఆరోపించారు. మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. తప్పుడు ఓటర్లను ఓటర్ లిస్ట్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వీపుల్, పట్టణ బిజెపి అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్, వెంకట్, కుంట లక్ష్మారెడ్డి, రజనీకాంత్, రాజు పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా మల్కపేట సర్పంచ్ బోయిని దేవరాజు నియామకం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

నూతన అధ్యక్షుడిని శాలువాతో సత్కరించి అభినందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్సర్పంచ్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యమన్న దేవరాజు రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా మల్కపేట సర్పంచ్ బోయిని దేవరాజు ఏకగ్రీవంగా నియామకమయ్యారు. తన నియామకానికి పూర్తిస్థాయిలో మద్దతు తెలిపి సహకరించిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మరియు కోనరావుపేట మండలంలోని సర్పంచులు అందరికీ దేవరాజు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మరియు జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ క్రమంలో నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బోయిని దేవరాజును ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా బోయిని దేవరాజు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచులు ఎదుర్కొంటున్న పెండింగ్ బిల్లులు మరియు నిధుల కొరత వంటి అనేక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా గత కాలంగా పరిష్కారానికి నోచుకోని సర్పంచుల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. మండల అభివృద్ధి పథంలో సర్పంచులు మరియు ఉప సర్పంచులు అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని చెప్పారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో కోనరావుపేట మండలాన్ని జిల్లాలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తన వంతు బాధ్యతగా పనిచేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు సర్పంచులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని దేవరాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్ , మున్సిపాలిటీల ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.తుది ఓటరు జాబితా ప్రకటన, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించి, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, సెక్టోరియల్ అధికారులు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, టర్, ంర్, ంశీ లకు శిక్షణ, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేసి, జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని తెలిపారు. అంతకుముందు రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ వీణ, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం 2026 డైరీ ఆవిష్కరణకరువుబత్యం ఫైల్‌పై సంతకం చేసి కార్యక్రమానికి వచ్చా : సీఎం రేవంత్ రెడ్డి

నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 12 :

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (2026 సంవత్సరానికి సంబంధించిన డైరీని రాష్ట్ర ముఖ్యమంత్రి సచివాలయంలో గురువారం అధికారికంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రాజ్యసభ సభ్యుడు అనిల్ యాదవ్ పాల్గొన్నారు. గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శ్యామ్ ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.పెద్దపల్లి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లాలోని ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ,“ఇది మన ప్రభుత్వం. మీరుమేము అన్న భావనతో ఉద్యోగులందరూ కలిసి పనిచేస్తేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుంది. రాష్ట్ర అభివృద్ధికి పాటుపడిన ఉద్యోగులను విస్మరించే ప్రసక్తే లేదు. మీ సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తాం” అని తెలిపారు.ఇవాళ ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ముందు కరువుబత్యం ఫైల్‌పై సంతకం చేసి వచ్చానని పేర్కొన్నారు. అలాగే కోటి రూపా యల ప్రమాద బీమాకు సంబంధించి త్వరలోనే ఉత్తర్వులు జారీ చేస్తామని, ఆర్థిక సంవత్సరం మార్చి అనంతరం పెండింగ్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతామని వెల్లడించారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, సెంట్రల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి కరీంనగర్ అధ్యక్ష కార్యదర్శులు ఖాళీ చరణ్, అరవింద్ రెడ్డి, జగిత్యాల జిల్లా నుంచి కందుకూరి రవిబాబు, మామిడి రమేష్, సిరిసిల్ల జిల్లా నుంచి సమర్సేన్, జబీర్, పెద్దపల్లి జిల్లా నుంచి అధ్యక్షులు తూము రవీందర్ పటేల్‌తో పాటు సంఘం సభ్యులు హాజరయ్యారు.

జిల్లాలోని పోలీసు అధికారులందరితో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులపై సమీక్ష జరిపిన ఎస్పీ గారు, ముఖ్యంగా తీవ్రమైన కేసుల్లో ఎస్.ఓ.పి) ని ఖచ్చితంగా పాటిస్తూ నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరపాలని అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల చేధనకు ప్రత్యేక 'ప్లాన్ ఆఫ్ యాక్షన్' రూపొందించాలని, ప్రతి కేసులో విచారణను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని సూచించారు. 2025 సంవత్సరంలో జరిగిన ఆస్తి సంబంధిత నేరాలలో 45 శాతం చేదించగా, అదే విధంగా 40 శాతం ఆస్తి రికవరీ చేసి బాధిత కుటుంబ సభ్యులకు చేరవేయడం జరిగిందని, ఇది ప్రశంసనీయమైన విషయమని జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా రేపటి నుండి ప్రారంభమయ్యే "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని జిల్లాలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఎస్పీ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణపై వాహనదారులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా, రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పక్షుల ప్రాణాలకు, మనుషులకు ముప్పు కలిగించే 'చైనా మాంజా' వినియోగం ఎక్కడా లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. పండుగ ముసుగులో కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ఏమాత్రం అలసత్వం వహించకూడదని ఎస్పీ స్పష్టం చేశారు. ఎస్.హెచ్.ఓలు, విలేజ్ పోలీస్ అధికారులు ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో బలమైన సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని, ముందస్తు సమాచారాన్ని సేకరించి చిన్న ఘటనలకైనా తక్షణమే స్పందించాలన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని, బ్లూకోల్ట్స్ మరియు నైట్ పెట్రోలింగ్ సిబ్బంది 'పాపిలోన్ డివైస్'ల ద్వారా అనుమానితుల వేలిముద్రలను సేకరించాలన్నారు. మహిళా భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూనే, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేయాలని, డయల్ 100 కాల్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు భరోసా కల్పించాలని ఎస్పీ గారు దిశానిర్దేశం చేశారు."ప్రజల భద్రతే ప్రధమ కర్తవ్యం – పారదర్శక సేవలే పోలీసుల లక్ష్యం"ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఐపీఎస్, డీఎస్పీలు శ్రీనివాసరావు, విట్టల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మదూసుధన్,

డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ మురళి, పీసీఆర్ ఇన్‌స్పెక్టర్ నరేష్, సీసీయస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మరియు జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

చారిత్రకమైన మానవీయ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాము.మంత్రి సీతక్క

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సీఎం ఆదేశాల మేరకు మూడు కార్యక్రమాలను ప్రారంభించుకుంటున్నాం 1. దివ్యాంగులకు 50 కోట్లతో సహాయక పరికరాల పంపిణీ2. చిన్నారుల కోసం "బాల భరోసా"3. వృద్ధుల కోసం "ప్రణామ్" డే కేర్ సెంటర్లు బాల భరోసా స్కీమ్ కింద అంగన్వాడి కేంద్రాల్లోనే చిన్నారుల సమస్యలను గుర్తించి పూర్తిస్థాయిలో చికిత్స అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది.వారిలో ఉన్న వైకల్యాన్ని ఎదుగుదల లోపాన్ని గుర్తించి ఉచితంగానే శస్త్ర చికిత్సలు చేపిస్తాం.దివ్యాంగుల సంక్షేమానికి మా ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది గతంలో ఈ శాఖకు మంత్రిగా ఉన్న నేను.. వికలాంగుల ఉపాధి కోసం జాబ్ పోర్టను ఏర్పాటు చేశాము.వికలాంగుల మధ్య వివాహం జరిగితే లక్ష రూపాయల నగదు ప్రోత్సాహాన్ని అందించాము. దివ్యాంగుల వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడేలా వారి ఆత్మగౌరవాన్ని పెంచేలా మా ప్రభుత్వం కృషి చేస్తుంది జీవితాలలో ట్రై సైకిల్స్, స్కూటర్లు, వ్యాపారాలు చేసుకునే విధంగా మూడు చక్రాల వాహనాలను పూర్తిగా ఉచితంగానే వికలాంగులకు అందిస్తున్నాం.గతంలో ఎన్నడు లేనివిధంగా సీఎం గారు పెద్ద మనసు చేసుకొని 50 కోట్లు దివ్యాంగుల పరికరాల కోసం కేటాయించారు.వారి ఆలోచనలకు అనుగుణంగా దివ్యాంగుల కోసం స్పెషల్ బడ్జెట్ కేటాయించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు ధన్యవాదాలు.గతంలో ఏడాదికి కోటి రూపాయలు మాత్రమే వికలాంగుల పరికరాల కోసం ఇచ్చేవారు. ఇప్పుడు ఆ బడ్జెట్ ను 50 కోట్లకు పెంచిన సీఎం, డిప్యూటీ సీఎంకు ధన్యవాదాలు

మనలను పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులు ఒంటరి జీవితాన్ని అనుభవించవద్దని వారి కోసము డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాము ఉత్సాహాన్ని ఉల్లాసాన్ని పెంచేందుకు ఈ డేకేర్ సెంటర్లు ఉపయోగపడతాయి ఆమె తెలిపారు.

యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

- సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ

నీలగిరి వార్త, సూర్యాపేట:-

నేటి యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం నందు వివేకానంద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మరియు ఎస్పీ వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. భారతీయులు బ్రిటిష్ వారి పాలనలో బానిసలుగా వున్న సమయంలో స్వామి వివేకానంద చికాగో నగరంలో అద్భుతమైన ఆధ్యాత్మిక సందేశాన్ని ఇచ్చి భారత దేశం యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. యువత ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని జీవితంలో ఎదగడానికి ఆత్మవిశ్వాసమే ముఖ్యమని వారు తెలిపారు. చిన్న చిన్న వైఫల్యాలకు యువత కృంగిపోవద్దని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా నేటి యువత సమాజ నిర్మాణంలో ముఖ్యపాత్ర పోషించాలని తెలిపారు. దేశంలో 60 శాతం మంది యువకులేనని వారు దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని

పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కంకణ బుద్ధులు కావాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సూర్యాపేటలో వివిధ కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలైన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద ఉత్సవ కమిటీ అధ్యక్షులు అంగిరేకుల నాగార్జున, కార్యదర్శి నాగ వెల్లి ప్రభాకర్, జిల్లా యువజన క్రీడల అధికారి వెంకట్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, జుట్టుకొండ సత్యనారాయణ, చకిలం రాజేశ్వరరావు, తాసిల్దారు కృష్ణయ్య, సిఐ వెంకట్, ఉత్సవ కమిటీ సభ్యులు చల్లమల్ల నర్సింహ, రుక్మారపు రంగరాజు, అప్పం శ్రీనివాసరావు, తోట శ్యామ్ ప్రసాద్, పాండురంగా చారి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రాధాన్య రంగాలపై ప్రత్యేక దృష్టి జిల్లా అభివృద్ధి వేగవంతం చేయాలి: కలెక్టర్ పి. రాజాబాబు

మార్కాపురం జిల్లా జనవరి 12
నీలగిరి వార్త ప్రతినిధి

ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్న రంగాలపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ఆయా విభాగాల్లో జిల్లాకు సంబంధించిన ప్రగతి మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు స్పష్టం చేశారు.సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయం నుంచి మంత్రులు, కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రకాశం భవనము నుంచి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజుతో కలిసి పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జి.ఎస్.డి.పి., 10 సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖల పనితీరు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పి.పి.పి. ద్వారా పెట్టుబడుల ప్రతిపాదనలు, ఆర్టీజిఎస్, వాట్సప్ గవర్నెన్స్, ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో ఉన్న అభిప్రాయం, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, రెవెన్యూ సమస్యల పరిష్కారం, రిజిస్ట్రేషన్ శాఖ సేవలు, నూతన ఉపాధి హామీ పథకం, పారిశుద్ధ్య కార్యక్రమాలపై ముఖ్యమంత్రి జిల్లాల వారీగా సమీక్షించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలని, ప్రతి నియోజకవర్గంలో ఎమ్.ఎస్.ఎం.ఈ. పార్కులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ నెలాఖరు నాటికి ఈ–ఫైల్స్ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జిల్లాలోని అధికారులతో ప్రత్యేకంగా చర్చించి, పారిశుద్ధ్యము, రిజిస్ట్రేషన్లు, ఐసిడిఎస్,

ఏపీఎస్ఆర్టీసీ సేవలపై మరింత దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు కేటాయించిన నిధులను మార్చి 15వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో వినియోగించేలా చూడాలని సూచించారు.

మార్కాపురం జిల్లా నూతన డి.ఎం.హెచ్.వోగా డాక్టర్ వాణిశ్రీ బాధ్యతలు స్వీకరణ

మార్కాపురం జిల్లా జనవరి 12 నీలగిరి వార్త ప్రతినిధి.

మార్కాపురం జిల్లా నూతన వైద్య ఆరోగ్యశాఖ అధికారునిగా డి.ఎం.హెచ్.వో డాక్టర్ వాణిశ్రీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం మార్కాపురం కోర్టు సెంటర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ, నూతన జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పిహెచ్సీలు వైద్యుల నియామకాలు దాదాపుగా పూర్తయ్యాయని, ఒకటి అర కేంద్రాలు తప్ప మిగిలిన అన్ని చోట్ల వైద్యులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఆరోగ్య కేంద్రం ద్వారా వైద్య సేవలు ప్రజలకు మరింత చేరువయ్యాయని ఆమె అన్నారు.ప్రజారోగ్య పరిరక్షణకు సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందిస్తారని, ప్రభుత్వ ఆరోగ్య పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని డాక్టర్ వాణిశ్రీ భరోసా ఇచ్చారు.నూతన డి.ఎం.హెచ్.వోగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డాక్టర్ వాణిశ్రీకి డాక్టర్ కే. రాహుల్, ఎన్‌జీవో అసోసియేషన్ నాయకులు డి. నాగేందర్ రెడ్డి, వైద్యులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

మార్కాపురం జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా పి. శ్రీనివాసులు బాధ్యతలు

మార్కాపురం జిల్లా జనవరి 12 నీలగిరి వార్త ప్రతినిధి.

మార్కాపురం జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా పి. శ్రీనివాసులు నియమితు లయ్యారు. ప్రస్తుతం గుంటూరు సిటీ కార్పొరేషన్ కమిషనర్‌గా విధులు నిర్వ హిస్తున్న ఆయనను ప్రభుత్వం మార్కా పురం జిల్లాకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.పాలనా రంగంలో విశాల అనుభవం కలిగిన పి. శ్రీనివాసులు గుంటూరు కార్పొరేషన్‌లో కమిషనర్‌గా పని చేసిన సమయంలో పట్టణాభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక గుర్తింపు పొందారు.మార్కాపురం జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల అమలు, సంక్షేమ పథకాల పర్యవేక్షణ, రెవెన్యూ పరిపాలనలో మరింత సమర్థత తీసుకురావడమే లక్ష్యంగా ఆయన పని చేయనున్నట్లు అధికారులు భావిస్తున్నారు. జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు చేరువైన పాలన అందిస్తారని ఆశాభావం వ్యక్తమవుతోంది.నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టనున్న పి. శ్రీనివాసులకు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి మరో అడుగు కలెక్టర్ కార్యాలయానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సు

మార్కాపురం జిల్లా జనవరి 12నీలగిరి వార్తప్రతినిధి.

కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమానికి తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలకు జిల్లా యంత్రాంగం కీలక సౌకర్యాన్ని కల్పించింది. స్పందనకు వినతి పత్రాలు అందజేసే ప్రజల రాకపోకలు సులభంగా ఉండేలా ప్రత్యేకంగా ఆర్‌టీసీ బస్సు సర్వీస్సు ఏర్పాటు చేశారు.ఈ బస్సు ద్వారా ప్రజలు కేవలం రూ.10 టికెట్ తీసుకొని కలెక్టర్ కార్యాలయానికి చేరుకునే అవకాశం కల్పించారు. దూరప్రాంతాల నుంచి వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారింది. గతంలో రవాణా సౌకర్యాల లేమితో స్పందనకు హాజరుకావడంలో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలకు ఈ నిర్ణయం ఊరటనిచ్చింది.ప్రభుత్వ సేవలు ప్రజల గడపకు చేరాలనే లక్ష్యంతో తీసుకున్న ఈ చర్య ప్రజాప్రతినిధులు, సామాజిక వర్గాల నుంచి ప్రశంసలు అందుకుంటోంది. ఇకపై స్పందన కార్యక్రమంలో ప్రజల పాల్గొనడం మరింత పెరుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మరో అడుగు కలెక్టర్ కార్యాలయానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సు.